
సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
గుంటూరు పల్నాడు
బుధవారం 07 జనవరి 2026 - పేజీలు 11



# ఉచితం.. నరకం

- డ్రైవర్ల దయాదాక్షణ్యాలపైనే ఆధారం
- ఉచిత ప్రయాణంతో పెరిగిన కష్టాలు
- స్టాపుల వద్ద ఆగకుండానే వెళ్తున్న బస్సులు
- అత్యవసర పనులపై వెళ్లేవారికి ఇబ్బందులు
- గంటల తరబడి నిరీక్షణ తొ ప్రయాణికులకు కష్టాలు
- ఆర్టీసీ బస్సెక్కాలంటే ఓపిక ఉండాల్సిందే
- తప్పనిసరి పరిస్థితుల్లో ఆటోలను ఆశ్రయించాల్సిన దుస్థితి

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** సురక్షతం,సుఖవంతం శుభప్రదం... ఇది ఆర్టీసీ నినాదం. సురక్షతం మాటెలా ఉన్నా బస్సు ఎక్కేంత వరకూ, తీరా బస్సు ఎక్కిన తరువాత సుఖం కరువైందని, ఆర్టీసీలో ప్రయాణించాలి అంటే ఓపిక ఉండాల్సిందేనని ప్రయాణికులు వాపోతున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం పుణ్యమా అని అవసరం ఉన్నవారు, లేనివారు సైతం ప్రయాణాలు చేస్తుండడంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణం చేయవలసిన వారు, విద్యార్థులు, ఉపాధి కోసం వెళ్లేవారికి బస్సు ప్రయాణం తీవ్ర ఇబ్బందిగా మారింది. ఇక రద్దీ సమయాల్లో దూరప్రాంత ప్రయాణాలకు వృద్ధులు, వికలాంగులు,బాలింతలు, రోగులకు నరకప్రాయంగా మారింది.


### ఆటోలను ఆశ్రయిస్తున్న పురుషులు

ఉచితంతో మహిళల రద్దీ పెరగటం, నిలబడి ప్రయాణించాల్సిన రావడం, బస్సులు కొన్ని సందర్భాల్లో, కొన్ని స్టేజీలలో రద్దీతో ఆపలేకపోవటం వంటి కారణాలతో పురుషులు తప్పనిసరి పరిస్థితుల్లో ఆటోలను ఆశ్రయిస్తున్నారు. మొత్తం మీద ఆర్టీసీకి పెరిగిన ప్రయాణికుల స్థాయి మేరకు సర్వీసులు పెరగలేదు. గతంలో ఉన్న బస్సులతోనే ఆర్టీసీ నెట్టుకు వస్తోంది. రద్దీ రూట్లలో బస్సు సర్వీసులను పెంచాలని, దూరప్రాంతాలకు సీటింగ్ మేర మాత్రమే అనుమతించాలని, ప్రయాణికులు కోరుకుంటున్నారు.

### చేయి ఎత్తిన చోట బస్సు ఆగట్లేదు...

గతంలో చెయ్యి ఎత్తిన చోట, బస్టాపు వద్ద నిల్చొంటే బస్సు ఆపి మరీ ప్రయాణికులను ఎక్కించుకునే పరిస్థితి ఉండేది. అన్ని జంక్షన్ల

2 లో




# మౌళిక వసతుల కల్పనకు స్వీకారం

**- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జిల్లాలో ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ సంక్షమ వసతి గృహాలలోను, గురుకులంలోను మౌళిక వసతుల కల్పనకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్వీకారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతీ వసతి గృహం సంపూర్ణ ప్రగతికి చిహ్నంగా, చిన్నారుల మానసిక వికాసానికి ప్రేరణగా ఉండాలనే తలంపుతో దీనిని చేపట్టడం జరిగింది. విద్యాభివృద్ధికి మన బడి మన బాధ్యత అనే కార్యక్రమం ఇప్పటికే చేపట్టిన సంగతి తెలిసిందే. పి 4 (పి 4) కార్యక్రమం కింద స్వీకారం కార్యక్రమాన్ని అమలు చేయుటకు నిర్ణయం తీసుకున్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షమ హాస్టళ్లను పునరుద్ధరించి, ఆధునీకరించేందుకు చేపట్టిన ఒక మార్పు తీసుకొచ్చే మహత్తర కార్యక్రమం. దాతలు, స్వచ్ఛంద సంస్థలు, దాతృత్వ సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు, బ్యాంకుల ఉదార సహకారంతో ఈ కార్యక్రమంను పూర్తి స్వచ్ఛందంగా అమలు చేయుటకు చర్యలు చేపట్టారు. వసతి గృహ విద్యార్థుల జీవన పరిస్థితులు, భద్రత, శ్రేయస్సును గణనీయంగా మెరుగుపరచడం ఈ

2 లో

# దోమలు పెరగకుండా డ్రోన్ల ద్వారా స్ప్రే



- చెరువులు, ఖాళీ స్థలాల్లో దోమలు పెరగకుండా కీమోఫాస్ లిక్విడ్ స్ప్రే
- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలో చెరువులు, ఖాళీ స్థలాల్లో దోమలు పెరగకుండా ప్రత్యేకమైన డ్రోన్ల ద్వారా కీమోఫాస్ లిక్విడ్ ని స్ప్రే చేస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం

2 లో

## కోటప్పకొండ తిరునాళ్లను

**పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పీ**

# విజయవంతం చేద్దాం



నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ : మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ లో జరుగుతున్న ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులన ఆదేశించారు.మంగళవారం నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం లో కోటప్పకొండ తిరునాళ్ల పై సమీక్ష

2 లో



## వంద రోజుల ప్రణాళిక పక్కాగా

# అమలు చేయాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి సలీం బాషా**

2 లో

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సలీం బాషా అన్నారు. గుంటూరు గ్రామీణ మండలం లాల్పురం, పుట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత

# ఉచితం...నరకం






మొదటి పేజీ తరువాయి

వద్ద కూడా ఆర్టీసీ బస్సులు ఆపి మరీ ప్రయాణికులను ఎక్కించుకునేవారు. అయితే మహిళలకు ఉచిత ప్రయాణం తరువాత ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దారి మధ్యలో చెయ్యి ఎత్తినా బస్సు ఆగడం లేదు సరికదా, బస్టాపుల వద్ద కూడా బస్సులు ఆపకుండా వెళ్లిపోతున్న సంఘటనలు ఎక్కువయ్యాయి. కళ్ల ముందు బస్సులు ఒకదాని తరువాత ఒకటి వెళ్లిపోతుంటే ఉసూరు మంటూ చూస్తూ ఉండటం ప్రయాణికుల వంతవుతుంది. ఫలితంగా ఆర్టీసీ బస్సుల కోసం గంటల తరబడి పడిగాపులు పడుతున్న పరిస్థితి క్షేత్ర స్థాయిలో నెలకొంది.ప్రయాణికుల రద్దీ కూడా ఎక్కువగా ఉండడంతో ఇదే అదనుగా ఆర్టీసీ డ్రైవర్లు కూడా బస్సులు తమకు నచ్చితే ఆపడం, లేదంటే ఆపకుండా వెళ్లిపోవడం చేస్తున్నారు.

### తీవ్ర ఇక్కట్లు పడుతున్న రోగులు, వృద్ధులు

గతంలో వృద్ధులు,, గర్భిణీలు, పిల్లలు ఉంటే కూర్చుని ఉన్న మహిళా ప్రయాణికులు లేచి వారికి సీటు కేటాయించేవారు. ఇప్పుడు ఆ మానవత్వం కనపడటం లేదు. బస్సు ఆగక ముందే ఎగబడుతున్నారు.సీట్ల కోసం సిగపట్లు పడుతున్నారు. తరచూ మహిళల మధ్య గొడవలు జరుగుతూనే ఉన్నాయని కండక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉచితమే కదా అని అవసరత లేని వారు కూడా ప్రయాణిస్తున్నారు. రద్దీ సమయాల్లో ప్రయాణికుల సంఖ్య పరిమితికి మించి ఉండటంతో సమయానుకూలంగా బస్సులు గమ్యస్థానాలకు చేరుకోవడం లేదు.దీంతో సమయానికి వెళ్ళాల్సిన విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు.

### తగ్గుతున్న పురుష ప్రయాణికుల సంఖ్య

ఆర్టీసీ బస్సులలో ఆగస్టు 15 కు ముందు మహిళల కంటే పురుష ప్రయాణికుల సంఖ్య అధికంగా ఉండేది. ఉచిత బస్సు పథకం తర్వాత క్రమంగా పురుష ప్రయాణికుల సంఖ్య తగ్గుతూ మహిళల సంఖ్య భారీగా పెరుగుతూ వచ్చింది. పల్నాడు జిల్లాలో మహిళలు సెప్టెంబర్ నెలలో 55.19 శాతం, అక్టోబర్లో 60.16., నవంబర్ 60.06 , డిసెంబర్ లో 61.60 శాతం మంది ప్రయాణించారు. పురుష ప్రయాణికులు సెప్టెంబర్ లో 44.81శాతం, అక్టోబర్ లో 39.84, నవంబర్ 39.94, డిసెంబర్ నెలలో 38.40 శాతం తో క్రమక్రమంగా పురుష ప్రయాణికుల సంఖ్య తగ్గుతూ వచ్చింది. నాలుగు న్నర నెలల్లో 1.65 కోట్ల మంది ప్రయాణం సాగిం చారు. ఆగస్టు 15 నుంచి డిసెం బరు నెలాఖరు వరకు మొత్తం 275.51 లక్షల మంది ప్రయాణాలు సాగించగా... వారిలో మహిళలు 1.65.94, 000 ల మంది ఉన్నారని పల్నాడు జిల్లా డీపీటీవో అజితకుమారి తెలిపారు.

## వంద రోజుల ప్రణాళిక
# పక్కాగా అమలు చేయాలి

మొదటి పేజీ తరువాయి

పాఠశాలను, పుట్టూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలలో 10వ తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళికపై ప్రత్యేకంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. సబ్జెక్టుల వారీగా సమీక్షించారు. ఉపాధ్యాయులు అందరూ ప్రత్యేక శ్రద్ధతో వంద రోజుల ప్రణాళిక అమలు చేసి పది ఫలితాల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. సబ్జెక్ట్ టీచర్స్ ప్రతి విద్యార్థిలో ఉన్న బలలు, బలహీనతలు గమనించి అందుకు తగిన విధంగా తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా ఇంగ్లీష్, లెక్కలలో విద్యార్థులలో ఉన్న భయాన్ని పోగొట్టాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులకు పదవ తరగతి అత్యంత కీలక దశ అని, ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలన్నారు.

### గణిత ఉపాధ్యాయునికి అభినందన..

లాల్పురం జిల్లా పరిషత్ హై స్కూల్ లో గణిత బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు లూర్ధయ్యకు జిల్లా విద్యా శాఖ అధికారి ప్రత్యేకంగా అభినందించారు. గణిత ఉపాధ్యాయుడు 10వ తరగతి గణిత అభ్యాసాలకు సంబంధించిన సామర్థ్యాలను ప్రతి అధ్యాయానికి అనుగుణంగా డిస్ప్లే చార్ట్స్ రూపంలో రూపొందించడం, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా గణితాన్ని బోధించడం అద్భుతంగా ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశంసించారు. గణిత ఉపాధ్యాయుని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఖుద్దూస్, సి.ఆర్.పి అంజి బాయి పాల్గొన్నారు.

# కోటప్పకొండ తిరునాళ్లను విజయవంతం చేద్దాం

మొదటి పేజీ తరువాయి

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ ప్రభలు తరలిం పుకు ఎటువంటి అంతరాయం కలగకుండా రోడ్లను తీర్చిదిద్దాలన్నారు. ప్రభల రాకపోకలకు విద్యుత్ వైర్లు తగలకుండా చర్యలు తీసుకోవాలి అన్నారు. పారిశుధ్య నిర్వహణ మరియు మంచినీటి సరఫ రాను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎప్పటిక ప్పుడు పడిన వ్యర్థాలను తీసే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్లో ఉండే భక్తులకు మంచినీళ్ల ప్యాకెట్లు అందజేయాలని కోరారు. కొండ క్రింద నుండి కొండపై వరకు భక్తుల తరలింపుకు ఘాట్ రోడ్డుకు అనువైన అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలన్నారు.108 వాహనాలు, క్యూలైన్ల వద్ద, మెట్ల మార్గంలో, కొండపైన మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలన్నారు .ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనీ అదనపు వాహన డ్రైవర్లు, మెకానికులు, భారీగా ఆర్టీసీ సిబ్బంది అందుబాటులో ఉంచాలని తెలిపారు. దేవాదాయ శాఖ అధికారులు అన్ని శాఖల అధికారులను సమన్వయ పరుచుకొని, అధికారు లందరితో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో తిరునాళ్ళ నిర్వహించేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగా పనిచేసే వారికి రోజులు ఖచ్చితంగా వస్తాయి

- మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** మాజీ కేంద్ర మంత్రి హిమాచల్ ప్రదేశ్, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గుంటూరు వచ్చిన సందర్భంగా గుంటూరులోని ఐటీసీ హోటల్ నందు మంగళవారం కలుసుకున్నట్లు గుంటూరు జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు తాళ్ళ వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, ఈ మేరకు ప్రత్యేకంగా తనకు ఫోన్ చేసి కలవమని ఆహ్వానించిన మేరకు మర్యాదపూర్వకంగా వెళ్లి కలిసి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. రాజకీయ దురంధరుడుగా దత్తన్నగా పిలుచుకుని ఆయనతో తనకున్న అనుబంధం ఎనలేనిదన్నారు. 2022లో వారు గవర్నర్గా ఉన్నప్పుడు గుంటూరులో "వారికి ఆత్మీయ సమ్మేళనం" పేరుతో మహాసభను విజయవంతంగా నిర్వహించిన కార్యక్రమాన్ని స్మరించుకుంటూ ప్రస్తుత రాజకీయాలపై చర్చించుకోవడం జరిగిందన్నారు. మరీ ముఖ్యంగా నా తల్లిదండ్రులు ఆరోగ్య పరిస్థితులతో పడుతున్న కుటుంబ విషయాలను కూడా ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారని ఈ అనుబంధం ఈనాటిది కాదన్నారు. అలాగే నా రాజకీయ ప్రస్తావన గురించి కూడా ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసిన వారిని ఎప్పటికీ పార్టీ అధిష్టానం అలాగే ప్రజలు మరిచిపోరన్నారు. సరైన సమయంలో సరైన పద్ధతి వస్తాయని, నిరాశ నిస్పృగతం పని చేయవద్దని, రెట్టించవచ్చాముతోనే పనిచేయాలని మాజీ కేంద్రమంత్రి దత్తాత్రేయ సూచించినట్లు ఆయన వెలిగించారు. ఆయన సూచన మేరకే పార్టీల మరింత దృఢ సంకల్పంతో పార్టీ కార్యక్రమంలో ముందుకు తీసుకెళ్తానని పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటానని ఈ సందర్భంగా వాగ్దానం చేసినట్లు వెల్లడించారు.

# మౌళిక వసతుల కల్పనకు స్వీకారం

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమం ప్రధాన లక్ష్యం.ఈ పునరుద్ధరణలో భాగంగా హాస్టళ్లలోని వసతి గదులు, వంటశాలలు, భోజనశాలలు, మరుగుదొడ్లు, స్నాన గదులు, చదువుకునే గదులు, సామూహిక ప్రదేశాల వంటి మౌలిక సదుపాయాలను అప్గ్రేడ్ చేస్తున్నారు. భవన బలోపేతం, పైకప్పుల మరమ్మతులు, ఫ్లోరింగ్, ప్లంబింగ్ పనులు, విద్యుత్, గాలి ప్రసరణ, పారిశుధ్య సదుపాయాలు వంటి సివిల్, ఎలక్ట్రికల్ పనులు చేపట్టి, విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన అనుకూల వాతావరణాన్ని కల్పించడం ధ్యేయంగా కార్యక్రమాన్ని యోచించారు. వసతి సదుపాయాల ఆధునీకరణ, మౌలిక సదుపాయాల మెరుగుదలతో, స్వీకారం కార్యక్రమం విద్యార్థులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన, వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా విద్యార్థులు విద్యలో ఉత్తమ ప్రతిభను కనబరిచేందుకు, వ్యక్తిగత అభివృద్ధి సాధించేందుకు అవసరమైన గౌరవం, సంపూర్ణ సంక్షేమం పొందగలుగుతారని ఆశించడం జరుగుతుంది. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ వర్గాల సంస్థలతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వసతి గృహాల ముఖ చిత్రం మార్పు చేసి విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని కోరారు. ఇది పూర్తిగా స్వచ్ఛందమని, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా




జిల్లా సాంఘిక సంక్షమ అధికారి యు. చెన్నయ్య మాట్లాడుతూ సాంఘిక సంక్షమ శాఖ ఆధ్వర్యంలో 31 వసతి గృహాలు ఉన్నాయని వీటిలో 18 సొంత భవనాల్లో ఉన్నాయని., బి.సి సంక్షమ శాఖ కింద 26 వసతి గృహాలు ఉండగా 6 సొంత భవనాల్లో ఉన్నాయని, గిరిజన సంక్షమ శాఖ క్రింద 4 వసతి గృహాలు ఉండగా 3 సొంత భవనాల్లో ఉన్నాయని చెప్పారు. వీటిలో మొత్తం మౌళిక వసతుల కల్పనకు అంచనాలు రూపొందించడం జరుగుతోందని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా బిసి సంక్షమ శాఖ అధికారి ..మయూరి, జిల్లా గిరిజన సంక్షమ, సాధికారత అధికారి పి.మురళీధర్, జిల్లా మైనార్టీ సంక్షమ అధికారి పార్థసారథి, ముఖ్య ప్రణాళిక అధికారి శేష శ్రీ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జయలక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

# దోమలు పెరగకుండా డ్రోన్ల ద్వారా స్ప్రే



మొదటి పేజీ తరువాయి

నల్లచెరువులో యాంటీ లార్వా యాక్టివిటిలో భాగంగా డ్రోన్ ద్వారా చేస్తున్న స్ప్రేయింగ్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వార్డ్ ల వారీగా ఉన్న చెరువులు, పెద్ద ఖాళీ స్థలాల్లో యాంటీ లార్వా యాక్టివిటిని మ్యాన్యువల్ గా చేయడానికి వీలు లేని ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా కీమోఫాస్ లిక్విడ్ ని స్ప్రే చేస్తున్నామన్నారు. జిఎంసి మలేరియా విభాగం ఆధ్వర్యంలో పిన్ పాయింట్ గా గుర్తించిన ప్రాంతాల్లో స్ప్రే చేయించాలని బయాలజిస్ట్ ని ఆదేశించారు. అనంతరం నల్లచెరువు వాకింగ్ ట్రాక్ ని పరిశీలించి, ట్రాక్ అభివృద్ధి పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పనులను వేగంగా చేపట్టాలన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్ ప్రగతి నగర్ లో స్థానికుల ఫిర్యాదు మేరకు పరిశీలించి, రాకపోకలకు వీలుగా వారు కోరిన రోడ్ నిర్మాణంకు చర్యలు తీసుకోవాలన్నారు. చుట్టుగుంట దగ్గర జరుగుతున్న మేజర్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి, పనులను త్వరితగతిన జరిగేలా పర్యవేక్షణ చేయాలని డిఈఈని ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్లు జ్యోతి పద్మజ, నిమ్మల వెంకటరమణ, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ హనీఫ్, బయలజిస్ట్ రాజు నాయక్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రూ.10 లక్షల విలువైన
# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి గ్రామానికి చెందిన సుంకర ఉమామహేశ్వరరావు కు రూ.10 లక్షల రూపాయల చెక్కును టిడిపి నాయకులు మంగళవారం అందజేశారు. ఎల్ ఓ సి చెక్కు అందుకున్న లబ్ధిదారులు మంత్రి, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. చెక్కు అందజేసిన వారి లో మంగళగిరి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, కనపాల సాగర్,గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు నడపన దుర్గారావు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరావు, చింతల ఏడుకొండలు, మొద్దుకూరి రమేష్ బాబు, షేక్ బాజీ సైదా, పెనుమచి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# జొన్నలగడ్డలో శాస్త్రవేత్తలు, రైతుల చర్చా గోష్టి

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ఏరువాక కేంద్రం,లామ్ ఫామ్ కోఆర్డినేటర్ డా. అలజంగి మనోజ్, జిల్లా వనరుల కేంద్రం జాయింట్ డైరెక్టర్ వి. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శాస్త్రవేత్తలుఉరైతుల చర్చా గోష్టిలో జొన్నలగడ్డ గ్రామానికి చెందిన రైతులు పాల్గొని, ప్రత్తి పంటలలో వచ్చే పేనుబంక నివారణ చర్యలు గురించి, అలాగే శనగ పంటలో వచ్చే తెగుళ్ల నివారణకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని డా. మనోజ్ ని కోరారు. దీనికి స్పందనగా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ ఏ. మనోజ్ మాట్లాడుతూ..ప్రత్తి పంటలో పేనుబంక నివారణకు, రైతులు అధికంగా యూరియా వంటి నత్రజని ఎరువులు వినియోగించకూడదని, పొలంలో నీరు నిల్వ ఉండకుండా సరైన నీటి పారుదల సదుపాయం కల్పించాలని సూచించడం జరిగింది. అలాగే కలుపు మొక్కలను సమయానుసారం తొలగించుకోవాలని తెలియజేయడం జరిగింది. జీవ నియంత్రణ చర్యలలో భాగంగా ఎకరాకు 8ఉ10 పసుపు రంగు స్టిక్కీ ట్రాప్స్ ఏర్పాటు చేయాలని, మిత్ర కీటకాలను సంరక్షించుకోవాలని వివరించడం జరిగింది. అవసరమైతే మాత్రమే రసాయన నియంత్రణగా ఇమిడాక్లోప్రిడ్ 17.8 శా (0.3 మి.లీ/లీటరు నీటికి) లేదా థియామిథోక్సామ్ 25 ఔ+ (0.2 గ్రా/లీటరు నీటికి) మందులను సిఫారసు మోతాదులో పిచికారీ చేయాలని సూచించడం జరిగింది. శనగ పంటలో ఎండు తెగులు నివారణకు, విత్తే ముందు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలని, ట్రైకోడెర్మా విరిడేను కిలో విత్తనానికి 10 గ్రాముల చొప్పున వాడాలని సూచించడం జరిగింది. అలాగే పొలంలో నీరు నిల్వ ఉండకుండా సరైన డ్రైనేజీ కల్పించుకోవాలని తెలియజేయడం జరిగింది. సేంద్రియ వ్యవసాయ పద్ధతులలో భాగంగా ఎఫ్వైఎం లేదా వర్మీ కంపోస్ట్ వినియోగించాలని, ట్రైకోడెర్మా కలిపిన కంపోస్ట్‌ను ఎకరాకు 2ఉ3 కిలోల చొప్పున వాడాలని వివరించడం జరిగింది. అవసరమైతే రసాయన నియంత్రణగా కార్బెండాజిమ్ 50 డబ్ల్యూ పి ను లీటరు నీటికి 1 గ్రాము చొప్పున డ్రెంచింగ్ చేయాలని సూచించడం జరిగింది. జిల్లా వనరుల కేంద్రం జాయింట్ డైరెక్టర్ శ్రీ వి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. అలాగే మండల వ్యవసాయ అధికారి బుల్లా కిషోర్ మాట్లాడుతూ, రబి పంటల విషయంలో జొన్నలగడ్డ గ్రామంలో సాగు చేసిన ప్రతి పంటకు రైతులు ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని, అలాగే ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను రైతు సేవా కేంద్రం వద్ద పూర్తిచేయించుకోవాలని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిని తాళ్ల త్రివేణి, గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.



# పుస్తక మహోత్సవానికి తరలిరండి

**– జయదేవ్ అకాడెమీ డైరెక్టర్ పొన్నెకంటి అపర్ణ**

**తెనాలి, మేజర్ న్యూస్ :** విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న 36వ పుస్తక మహోత్సవానికి తెనాలి నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని పట్టణానికి చెందిన జయదేవ్ అకాడెమీ డైరెక్టర్ పొన్నెకంటి అపర్ణ పేర్కొన్నారు. తెనాలిలో ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 2వ తేదీ నుంచి 12వ తేదీ వరకు పుస్తక మహోత్సవం జరుగుతుందన్నదని తెలిపారు. జయదేవ్ అకాడెమీ స్టాల్ నెంబర్ 5 అని చెప్పారు. పోటీ పరీక్షలకు, ఆన్ లైన్ క్లాసుల గురించి విద్యార్థులకు ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026 జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తుందని పంచాయతీ రాజ్, గ్రామ, వార్డు సచివాలయాల 26 వేల పోస్టులు విడుదల చేస్తుందని అన్నారు. మొదటిసారి పరీక్షకు, తక్కువ సమయంలోనే ఉద్యోగం సాధించే అవకాశం వస్తుందని వాటికి సంబంధించి జయదేవ్ అకాడెమీ ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోచింగ్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిఒక్కరు పుస్తక మహోత్సవానికి విచ్చేసి మా స్టాల్ నెంబర్ 5 ను సందర్శించాలని కోరారు.






# టిడిపి పార్టీ కార్యాలయం కొరకు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన టిడిపి సీనియర్ నాయకులు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు మరియు శ్రీకృష్ణ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ కొల్లి బ్రహ్మయ్య ను జిల్లా పార్టీ అధ్యక్షులు జాన్ సైదా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం టిడిపి పార్టీ జిల్లా కార్యాలయం కొరకు భూసేకరణ ను టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు జాన్ సైదా కలసి మంగళవారం నరసరావుపేట లో గల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి టిడిపి నేతలు పాల్గొన్నారు.

# విద్య జ్యోతి పుస్తకం విద్యార్థులకు చాలా ఉపయోగం

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** విద్యాజ్యోతి పుస్తకాన్ని వినియోగించుకుని పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా కోరారు. గుంటూరు జిల్లా పరిషత్ లోని సమావేశం మందిరంలో మంగళవారం విద్యాజ్యోతి పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ విద్యా జ్యోతి పుస్తకం విడుదల చేయటం వల్ల ఉమ్మడి గుంటూరు జిల్లాలో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. పల్నాడు జిల్లాలో అత్యధికంగా స్టేట్ ఫస్ట్ ర్యాంకు రావడం ఎంతో ఆనందించదగ్గ విషయం అన్నారు. ఈ పుస్తకం ముద్రణకు 64 లక్షలు కేటాయించడం జరిగిందని, జిల్లా పరిషత్ ,పురపాలక ,ప్రభుత్వ ,ఆదర్శ ,సంక్షేమ ,కస్తూరిబా, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులు 32,276 మందికి ఉపయోగపడుతుందని వెల్లడించారు. సీఈఓ వీర్ల జ్యోతిబసు మాట్లాడుతూ పదవ తరగతి చదివే అన్ని పాఠశాలల విద్యార్థులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. ఈ పుస్తకం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించడమే కాక ఉత్తమ క్రమశిక్షణ కలిగిన పిల్లలను కూడా తీర్చిదిద్దవచ్చని చెప్పారు. దీనిని వినియోగించుకోవాలని ఆయన కోరారు. డిప్యూటీ సీఈవో సిహెచ్ కృష్ణ మాట్లాడుతూ విద్యా జ్యోతి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఎంతో శ్రమించి ఈ పుస్తకాన్ని తయారు చేయడం జరిగిందని వెల్లడించారు. కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ పుల్లగూర శామ్యూల్ పాల్, ఎమ్ ఈ వో ఎండి కాసిం, జిల్లా పరీక్ష ప్రణాళిక అధికారి ఏ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యా జ్యోతి పుస్తకం రూపకల్పనకు విశేష కృషి చేసిన ఉపాధ్యాయని ఉపాధ్యాయులను చైర్పర్సన్, సీఈవో ,డిప్యూటీ సీఈవో లు ఘనంగా శాలువాలు, పుష్పగుచ్చాలతో సత్కరించారు.




# హిందూ ఫార్మసీ కళాశాలలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కృత్రిమ మేధా పై శిక్షణా కార్యక్రమం

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో ఫార్మసుటికల్ రెగ్యులేటరీ అఫైర్స్ డిపార్టుమెంటు తరపున కృత్రిమ మేధ పై ఉపాధ్యాయులకు ఫాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమం, విద్యార్థులకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. ఈ సమావేశానికి హైదరాబాద్ లోని ప్రముఖ కంప్యూటర్ సంస్థ ఐబీఎమ్ సంస్థ నుండి టి శివ శేషు, _.దశరథ్ లు శిక్షణ ఇచ్చేందుకు కళాశాలకు విచ్చేశారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో శిక్షణకు హాజరైన అధ్యాపకులు, విద్యార్థుల రిజిస్ట్రేషన్ నిర్వహించారు. శివ శేషు మాట్లాడుతూ ఏ ఐ అంటే కంప్యూటర్ ల సహాయం తో ప్రదర్శింప బడే మేధస్సు అని చెప్పారు. ఏఐ లో మూల సిద్ధాంతాలు, వాటిలోని విభాగాలు మెషీన్ లెర్నింగ్, వాటిలోని మూడు సూత్రాలు మానవ జీవితం పై వాటి ప్రభావాలు ఏఐ వలన కలిగే లాభాలను గురించి తెలియజేశారు. దశరథ్ మాట్లాడుతూ మెషిన్ లెర్నింగ్, దీప లెర్నింగ్, క్లాసికల్ మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐ గురించి వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమం శుక్రవారం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 100 మంది విద్యార్థులు, 25 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్య దర్శి డాక్టర్ ఎస్. మధుసూదన రావు , హైదరాబాద్ ఐబీఎం సంస్థ నుంచి విచ్చేసిన శిక్షణా నిపుణులకు తమ అభినందనలను తెలిపారు.





# రాష్ట్రంలో ప్రజలకు విద్యుత్ చార్జీల భారం తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వందే

**– గోనుగుంట్ల కోటేశ్వరరావు**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వం లో ట్రూ ఆఫ్ పేరుతో 11 సార్లు విద్యుత్తు చార్జీలు పెంచి వినియోగదారు లపై విపరీతమైన ఆర్థిక భారం సిగ్గుచేటని రాష్ట్ర గ్రంథలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వర రావు అన్నారు. నరసరావుపేట లోని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంగళ వారం విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడు తూ రాష్ట్రంలో ట్రూ ఆఫ్ విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా 4,497 కోట్లు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. రాష్ట్రంలో ప్రజలకు విద్యుత్ చార్జీల భారం తగ్గించి కూటమి ప్రభుత్వం ఆదుకుం టుంది. గత వైసిపి ప్రభుత్వం లో ట్రూ ఆఫ్ పేరుతో 11 సార్లు విద్యుత్తు చార్జీలు పెంచి వినియోగదారు లపై విపరీతమైన ఆర్థిక భారం మోపిందని మండిప డ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వం లో కూటమి ప్రభుత్వం విద్యుత్తు కొనుగోళ్లలో రూ. 1000 కోట్లు ఆదా చేసింది. దీంతో ట్రూ డౌన్ చేసి ఆదా ఆయన దబ్బును ప్రజల కరెంటు బిల్లుల్లో తగ్గించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. 2024 ఎన్నికల్లో తాము అధికారం లోకి రాగానే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చంద్రబాబు నాయుడు ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఏడాది న్నర కాలంలో ఒక్క రూపాయి కూడా ప్రజలపై వేయలేదు. పైగా 2025 నవంబర్ నుంచి ట్రూ డౌన్ లో భాగంగా వినియోగదారుడు ఉపయో గించే ఒక్కో యూనిట్ పై 13 పైసలు తగ్గింపు ఇస్తూ గత ఏడాది సెప్టెంబర్ లో రూ. 923 కోట్లు ట్రూ డౌన్ తో రికార్డ్ సాధించారు. రెండు రోజుల క్రితం 4,498 భారాన్ని ప్రజలపై మోపకుండా ఉపశమనం కలిగించే నిర్ణయం తీసుకున్నారు. ట్రూ ఆఫ్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే చెల్లించే నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ట్రూ ఆఫ్ చార్జీల భారాన్ని తగ్గించడం చేతగాని వైసీపీ విమర్శల పట్ల ప్రజలు చీ కొడుతున్నారు. 11 సార్లు విద్యుత్తు చార్జీలు పెంచిన వైసిపి విద్యుత్ అంశాలపై మాట్లాడే అర్హత లేదు. ట్రూ ఆఫ్ చార్జీల భారాన్ని తగ్గిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు ఊరట కలిగించింది. దీనిపై రాజకీయ విమర్శలు చేయటం వైసీపీ కి తగదన్నారు.



# విద్యార్థులే దేశానికి అసలైన సంపద

## గుంటూరు లిమిటెడ్ జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఆపరేషన్స్ ప్రెసిడెంట్ ఎంవీ. చారి







**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** విద్యార్థులే ఈ దేశానికి అసలైన సంపద అని, యువత శక్తిని సద్వినియోగం చేసుకుంటే భారత్ త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతుందని గుంటూరు లిమిటెడ్ ఉ జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఆపరేషన్స్ ప్రెసిడెంట్ ఎంవీ. చారి పేర్కొన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ _మిస్ట్రీ సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ పొల్యూషన్ అండ్ కంట్రోల్ సంయుక్త ఆధ్వర్యంలో "ఎకోవిజన్‌ఉ2050 : ఇన్నోవేటివ్ పాత్‌వేస్ టు సస్టేనబుల్ ఎనర్జీ అండ్ రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ బయోఎనర్జీ రీసెర్చ్" అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు మంగళవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా సదస్సుకు సంబంధించిన సావనీర్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా ఎంవీ. చారి మాట్లాడుతూ భవిష్యత్ దేశాభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని, ముఖ్యంగా సస్టేనబుల్ టెక్నాలజీలు, గ్రీన్ ఎనర్జీ, వేస్ట్ మేనేజ్‌మెంట్ రంగాల్లో విద్యార్థులు ముందుండాలని పిలుపునిచ్చారు. ఐఐటీ హైదరాబాద్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ _మికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ సునీల్ _. మైటీ మాట్లాడుతూ ఏవియేషన్ రంగం ప్రపంచ కార్బన్ ఉద్గారాల్లో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సీఎస్ఐఆర్‌ఉఐఐసీటీ మాజీ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ ఆర్.ఎస్. ప్రకాశం మాట్లాడుతూ బయోమాస్ నుంచి లభించే సహజ సమ్మేళనాలు ఔషధ రంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్నాయన్నారు. మొక్కల నుంచి పొందే ఆల్కలాయిడ్లు, ఫ్లేవనాయిడ్లు, టెర్పెనాయిడ్లు క్యాన్సర్, మధుమేహం, హృద్రోగాల వంటి దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించగా, ఉత్తమ పరిశోధనా పత్రాలకు బెస్ట్ ఓరల్ అండ్ పోస్టర్ ప్రజెంటేషన్ అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఐటీ తాడేపల్లిగూడెం సివిల్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. భరణీధరన్, ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పంకజ్ పతక్, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రూ.35 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన

**రెంటచింతల మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా రెంటచింతల మండల పరిధిలోని పశర్లపాడు, తుమ్మకోట గ్రామాలలో రూ.35 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్లకు మాచర్ల శాసనసభ సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని, రెంటచింతల మండలంలోని అన్ని గ్రామాల్లో దశలవారీగా మరిన్ని పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు ఏకాగ్రతతో వాహనాలను నడపాలి

### – జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీహరి



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** డ్రైవర్లు ఏకాగ్రతతో వాహనాలను నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీహరి అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం, నేత్ర పరీక్షలు శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలకు ప్రధాన కారణం అతివేగమని, రోడ్డు కండిషన్ ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకొని పరిమిత స్పీడ్ తో వాహనాలను నడపాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు డ్రైవింగ్ లో ఏకాగ్రత అవసరమన్నారు. రహదారులపై వాహనాలను నిలుపవద్దని డ్రైవర్లను ఆయన కోరారు. డ్రైవర్లు ప్రమాదాలలో మరణిస్తే ఆ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఈ విషయం దృష్టిలో ఉంచుకొని వాహనాలను జాగ్రతతో నడపాలని డ్రైవర్లను చూచించారు. నిద్ర మత్తు కూడా ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు. డ్రైవర్లందరూ ఆరోగ్యం విషయంలో జాగ్రత వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే డ్రైవర్లు సురక్షతమైన డ్రైవింగ్ చెయ్యగలరని అన్నారు. డ్రైవర్లకు బీ.పి, షుగర్, ఐ చెక్ అప్ లను ఉచితంగా నిర్వహించడం తో పాటు, డ్రైవర్లకు ప్రథమ చికిత్స పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు, టాక్సీ ఓనర్స్ అసోసియేషన్, స్కూల్ బస్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశ్రమ వృద్ధులకు అన్నదానం

**తెనాలి, మేజర్ న్యూస్:** పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డుకు సమీపనగల శ్రీ మహాత్మా గాంధీ సేవా శాంతి వృద్ధాశ్రమంలో అమృతలూరు మండలం పెదపూడి గ్రామ సర్పంచ్ చొప్పర సుధాకర్ రావు, ప్రభాకర్ రావులు అన్నదానం చేశారు. మంగళవారం చెప్పర సుధాకర్, ప్రభాకర్ తల్లి సామ్రాజ్యం 6వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదాన సేవలు నిర్వహించారు. ఆశ్రమ ఉద్యోగి యార్లగడ్డ కోటేశ్వరరావు మాట్లాడుతూ దివంగత యార్లగడ్డ సామ్రాజ్యం జ్ఞాపకార్థం వారి కుమారులు వృద్ధులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఉప సర్పంచ్ సుధాకర్ రావు మాట్లాడుతూ తమ తల్లి జ్ఞాపకార్థం ఆరు సంవత్సరాల నుండి ప్రతి ఏటా సమాజ హిత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అత్తోట రమేష్, నందిపాటి సునీల్, ఆశ్రమ సిబ్బంది ఉన్నారు.






## అన్నక్యాంటీన్ల వద్ద ఆహ్లాదకరమైన, పరిశుభ్ర వాతావరణం ఏర్పాటు చేయాలి


### – నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్నక్యాంటీన్ల వద్ద ఆహ్లాదకరమైన, పరిశుభ్ర వాతావరణం అందించేందుకు అక్షయపాత్ర, జియంసి సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం ఆర్టీఓ కార్యాలయం రోడ్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్ల పరిసరాలు పచ్చదనంతో ఉండేలా చర్యలు తీసుకోవాలని అక్షయపాత్ర, జిఎంసి సిబ్బంది ఆదేశించారు. ఫ్లోర్, నీటి వసతి, లైట్లు వంటి మౌలిక వసతులకు సంబంధించి సమస్యలు రాకుండా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను, జిఎంసి నుండి కేటాయించబడిన నోడల్ అధికారులు రోజు పర్యవేక్షణ చేయాలన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి

### – ప్రవాస భారతీయులు అమరనాథ్

**తెనాలి, మేజర్ న్యూస్ :** విద్యార్థులు స్పష్టమైన లక్ష్యన్ని నిర్దేశించుకుని తగిన ప్రణాళిక, నిబద్ధతతో ముందుకు వెళ్లాలనీ లేకుంటే ఎన్ని తెలివితేటలున్నా ప్రయోజనం లేదని తెనాలికి చెందిన ప్రవాస భారతీయుడు, డెన్మార్క్ తెలుగు సంఘం, మన సంస్కృతి వ్యవస్థాపకులు అమరనాద్ పొట్లూరి పేర్కొన్నారు. స్థానిక బుర్రిపాలెంరోడ్డులోని శ్రీవివేకానంద సెంట్రల్ స్కూలు ఆడిటోరియంలో వివేక విద్యాసంస్థల పూర్వవిద్యార్థి అమరనాద్ పొట్లూరి, శిరీష దంపతులను మంగళవారం సత్కరించారు. ఇదే వేదికపై ప్రముఖ చరిత్ర పరిశోధకులు, రచయిత సయ్యద్ నశీర్ అహమ్మద్‌పై పాత్రికేయుడు బీఎల్ నారాయణ రూపొందించిన టార్చ్‌బేరర్ సయ్యద్ నశీర్ అహమ్మద్ పుస్తకాన్ని అమరనాద్ పొట్లూరి ఆవిష్కరించారు. సభకు వివేక విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణరావు అధ్యక్షత వహించారు. అమరనాద్ మాట్లాడుతూ వివేక విద్యాసంస్థలతో తనకున్న అనుబంధాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలనను పాటించాలని సూచించారు. ఉన్నత అవకాశాల కోసం ఇంగ్లిష్ భాషలో నైపుణ్యం పెంచుకోవాలని చెబుతూ మన జీవనవిధానం కోసం మాతృభాష తెలుగును కొనసాగించాలని స్పష్టంచేశారు. తగిన భావప్రకటన నైపుణ్యం అవసరమన్నారు. తల్లిదండ్రులు, విద్యనేర్పిన గురువులను గౌరవించాలని సూచించారు. చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహమ్మద్ మాట్లాడుతూ తెలుగు



గడ్డపై జీవించే అందరూ తెలుగు ప్రజలేనని కులమతాల కతీతంగా కలసికట్టుగా జీవించాలని కోరారు. సుభాష్‌చంద్రబోస్ పేరుకుముందు నేతాజీ చేర్చింది. జైహింద్ పదాన్ని దేశానికి అదించిందీ తెలుగుబిడ్డయిన అబిద్ హసన్ సఫ్రానిగా గుర్తుచేశారు. ఆధునిక జాతీయ జెండాలో అశోకుని ధర్మచక్రం చేర్చిన సురయ్యా బద్రుద్దీన్ తయ్యబ్‌జీగా తెలిపారు. సభాధ్యక్షుడు రావిపాటి వీరనారాయణ మాట్లాడుతూ అమరనాద్ స్ఫూర్తితో విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. రుషికేశ్‌లోని దయానంద ఆశ్రమం స్వామి భాస్కరానంద సరస్వతి ఆశీస్సులు అందజేశారు. వివేక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్_.రామరాజు, శివకుమార్, మురళి, ఠాగూర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రెంటచింతలలో మినీ గోకుల షెడ్ ప్రారంభం



**రెంటచింతల మేజర్ న్యూస్:** రెంటచింతల మండల కేంద్రంలో రూ.2.30 లక్షల వ్యయంతో నిర్మించిన మినీ గోకుల షెడ్‌ను మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణను ప్రోత్సహించడంతో పాటు రైతులు, పాడి రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మినీ గోకుల షెడ్ ద్వారా పశువులకు రక్షణతో పాటు, పశుసంరక్షణలో రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. భవిష్యత్తులో కూడా మండలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



సన్మానం గ్రహీతలు మహిళ ఉపాధ్యాయులు

**దాచేపల్లి, జనవరి (మేజర్ న్యూస్).** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులకు ఘన సన్మానం నిర్వహించారు. 2026 నూతన సంవత్సరం, భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతి లను పురస్కరించుకుని సోమవారం రాత్రి పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లోని నారాయణపురం యూటీఎఫ్ కార్యాలయం లో సావిత్రి భాయి పూలే వేడుకలు నిర్వహించారు. మొదటిగా పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు దేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా మహిళలకు విద్య అందించాలనే సంకల్పంతో ఆనాడు ఎన్నో కఅబ శ్రీశ్రీష్టాలు, అవమానాలు ఎదుర్కోని మహిళలకు విద్య నందించి దేశానికే ఆమె ఆదర్శ ప్రాయంగా నిలిచిందని యూటీఎఫ్ నాయకులు కొనియా డారు. దేశానికి, ముఖ్యంగా మహిళా విద్యాభివృద్ధికి సావిత్రి భాయి పూలే చేసిన సేవలు మరుపురానివని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా దాచేప ల్లి మండల శాఖ మహిళ కార్యవర్గ సభ్యులు, ఇతర మహిళ ఉపాధ్యా యులను పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమం లో యూటీఎఫ్ మహిళ కార్యవర్గ సభ్యులు రత్నకుమా రి, స్వరూపదేవి, వెంకటరమణ, యామినిదేవి, రామాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లలిత, సరిత లు ఎంపిపి, జెడ్పీ హై స్కూల్, జివివి లఅబశ్రీశ్రీ మహిళ ఉపాధ్యాయులందరిని ఘనంగా సన్మానించారు.

## నూతన సంవత్సర ఎన్జీవో క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీడీవో



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షులు పోసిపోగు, వెంకటరావు, ఉపాధ్యక్షులు దిలీప్ కుమార్, కార్యదర్శి కంబాల శ్రీనివాసరావు, ట్రెజరీ గుంటుపల్లి మధుబాబు, జాయింట్ సెక్రటరీ కస్తూరి రామచంద్ర వరప్రసాద్ లా ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఎంపీడీవో సాయి లీల చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పోసిపోగు వెంకటరావు మాట్లాడుతూ ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తూ ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కార దిశగా పనిచేస్తానని అన్నారు.

## మంచికల్లులో చంద్రిక తనుశ్రీ పుష్పాలంకరణ వేడుకలో శోభారాణి



**రెంటచింతల మేజర్ న్యూస్:** రెంటచింతల మండల పరిధిలోని మంచికల్లు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లెర్ల శ్రీనివాస్ రెడ్డి కుమార్తె చంద్రిక తనుశ్రీ పుష్పాలంకరణ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శోభారాణి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, చిన్నారి దీర్ఘాయుష్షుతో, ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఎదగాలని ఆకాంక్షంచారు. పుష్పాలంకరణ వేడుక ఆనందోత్సాహాల మధ్య సంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు పాల్గొని వేడుకను మరింత ఘనంగా నిర్వహించారు.

## దుగ్గిరాల మండల విద్యాశాఖ అధికారి టూ గా బాధ్యతలు చేపట్టిన బివి కృష్ణారావు.



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :**దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివి కృష్ణారావు మండల విద్యాశాఖ అధికారి టూ గా బాధ్యతలు చేపట్టారు. మండల విద్యాశాఖ అధికారి వన్ కాజా శ్రీనివాసరావు సిఆర్పీలు, కార్యాల సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పలువురు అభినందించారు.

## పాలువాయిలో మినీ గోకుల షెడ్లు, తాగునీటి బోరు మోటార్ల ప్రారంభం





**రెంటచింతల మేజర్ న్యూస్:** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రెంటచింతల మండల పరిధిలోని పాలువాయి గ్రామంలో మాచర్ల గౌరవ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామంలో రూ.4 లక్షల 60 వేల వ్యయంతో నూతనంగా నిర్మించిన రెండు మినీ గోకుల షెడ్లను ఆయన ప్రారంభించారు. అలాగే రూ.15 లక్షల ప్రభుత్వ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి బోరు మోటార్లను ప్రారంభించి గ్రామ ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని




తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు. పశుపోషణకు అవసరమైన వసతులు కల్పించడంతో పాటు ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెనాలిలో టిడిపి ఫ్లెక్సీల తొలగింపు పై తీవ్ర ఉద్రిక్తత

- మున్సిపల్ అధికారులకు టిడిపి నాయకులకు వాగ్వాదం.....
- భారిగా మోహరించిన పోలీసులు...

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి వహాబ్ చౌక్ లో టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఫ్లెక్సీ తొలగింపు పై మంగళవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మున్సిపల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ వాణి పోలీసు అధికారులు, తమ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని ఫ్లెక్సీలను తొలగించే ప్రయత్నం చేశారు. సంఘటనను నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. టిడిపి శ్రేణుల ఆందోళనతో ఫ్లెక్సీ తొలగించకుండా అధికారులు అక్కడ నుండి నిష్క్రమించారు. కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి, పట్టణ టిడిపి అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్, కొల్లూరు శ్రీధర్ పలువురూ బిజెపి నాయకులు ఫ్లెక్సీలు తొలగిస్తే ఊరుకునేది లేదని అధికారులతో వాగ్వాదాన్ని దిగారు. మున్సిపల్ అధికారులు పోలీస్ సిబ్బంది సాయంతో ఫ్లెక్సీలను తొలగించి వాటిని తరలించే ప్రయత్నం చేశారు. ఆ ప్రాంతానికి భారీగా తరలివచ్చిన టిడిపి నాయకులు కార్యకర్తలుఫ్లెక్సీ తరలింపును అడ్డుకొని తిరిగి ఫ్లెక్సీని యధా స్థానంలో పెట్టారు. ఈ విషయంపై అటు పోలీసు అధికారులకు ఇటు మున్సిపల్ అధికారులతో టిడిపి నాయకులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్ మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగానే శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఫ్లెక్సీలను లక్ష్యం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తెనాలి సీటును ఆలపాటి రాజేంద్రప్రసాద్ త్యాగం చేశారని, దానితోపాటు నాయకులు కార్యకర్తలు ఎన్నికలలో ఎంతో కష్టపడి గెలుపుకు కృషి చేశారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రధాన తెలుగుదేశం పార్టీ ఫ్లెక్సీలను తొలగించటం హేయమైన చర్యని అటువంటి చర్యలను ప్రోత్సహించటం సరైన పద్ధతి కాదని అన్నారు. అన్నం పెట్టిన ఇంటికి సున్నం వేసే విధంగా నాయకులు ప్రవర్తించడం సరైనది కాదని హెచ్చరించారు. మున్సిపల్ కౌన్సిల్ ప్రతిపక్ష నాయకులు కౌన్సిలర్ పసుపులేటి తిమూర్తి మాట్లాడుతూ అధికారంలో ఉన్న



టిడిపి నాయకులు బిజెపి నాయకులు కౌన్సిలర్లు అందరూ ఇక్కడే ఉన్నా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి ప్రస్తుత శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఫ్లెక్సీని తొలగించాలని ప్రయత్నం చేయటం కేవలం రాజకీయ ఎత్తుగడ అని విమర్శించారు. తెనాలిలో తెలుగుదేశం పార్టీని లేకుండా చేయాలని దురుద్దేశం కనబడుతుందని ఆరోపించారు. అధికారంలో ఉన్న పార్టీని రోడ్డుకు ఈడ్చారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న వారి లాగా రోడ్డుపైన కూర్చోవలసిన అవసరాన్ని తీసుకువచ్చారని, ఇవన్నీ రాష్ట్ర నాయకత్వం గమనిస్తూనే ఉంటుందన్న సంగతి మర్చిపోవద్దని హెచ్చరించారు. ముందస్తు వ్యూహంతోనే పోలీసు బలగాలతో ఫ్లెక్సీలు తొలగించడానికి ప్రయత్నం చేశారని, ప్రతిపక్ష పార్టీ ఫ్లెక్సీలు తెనాలిలో పలు ప్రాంతాల్లో ఉన్న వాటిని పట్టించుకోకుండా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఫ్లెక్సీలను మాత్రమే తొలగించడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇటువంటి అనాగరిక రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపి నాయకులు పలువురు తెలుగుదేశం అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలి

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** కేంద్రంలో బి.జె.పి నాయకత్వంతో అధికారంలో వున్న ఎన్.డి.ఎ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు పిలుపునిచ్చారు. నేడు 2/7 బ్రాడిపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సి.హెచ్.బాబురావు మాట్లాడుతూ బీహార్ ఎన్నికల్లో బి.జె.పి అధికారంలోకి వచ్చాక కార్మిక వర్గం అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 28 కార్మిక చట్టాలను కుదించి 4 కోడ్లుగా మార్చి కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక హక్కులను కాలరాస్తూ చట్టం చేసిందన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు. 2005లో నాటి యు.పి.ఎ ప్రభుత్వం వామపక్షల వత్తిడి మేరకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తెచ్చిందన్నారు. ఆచట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు మార్చడమే కాక, చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ బిల్లును ప్రవేశపెట్టిందన్నారు. కేంద్ర తన బాధ్యత నుండి వైదొలిగి రాష్ట్రాలపై భారాలు మోపే నిర్ణయం చేసిందన్నారు. ఈ విధనాలను ప్రజలంతా తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో వున్న కూటమి ప్రభుత్వం కూడా కేంద్రానికి వంతపాడుతూ వారి విధానాలనే కొనసాగిస్తున్నారన్నారు. బి.జె.పి అధికారంలోకి వచ్చాక దేశంలో అనేక ప్రాంతాలలో మత ఉద్రిక్తతలు పెరుగుతున్నాయన్నారు. సనాతన ధర్మం పేరుతో కాలం చెల్లిన విధానాలను ముందుకు తెస్తున్నారన్నారు. సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరిట వేలాది ఎకరాల




పంట భూములను సమీకరించి పారిశ్రామిక వేత్తలకు, కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు. ముస్లింల అభివృద్ధిక కోసం కేటాయించబడ్డ వక్ఫ్ భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించడం ఆపాలని కోరారు. సమావేశం అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం వాగ్దానం చేసిన విధంగా పట్టణాలలో 2సెంట్లు, గ్రామాలలో 3సెంట్లు ఇళ్ళ స్థలాలిచ్చి ఇంటి నిర్మాణానికి 5లక్షల ఋణం ఇవ్వాలని, గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు, నల్లమడడ్రైన్ ఆధునీకరణకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, వక్ఫ్ భూములను ముస్లిం సమాజ అభివృద్ధికి వినియోగించాలని తీర్మానాలు చేసిందన్నారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, ఎమ్.రవి, బూరుగు వెంకటేశ్వర్లు, ఎన్.భావన్నారాయణ,_.నళీనికాంత్, జిల్లా కమిటీ సభ్యులు వి.దుర్గారావు, జవహర్‌లాల్, ఎల్.అరుణ, డి.లక్ష్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సరస్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

**- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** సరస్ లో ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. సరస్ – అఖిల భారత డ్వాక్రా బజార్ ను పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ తో కలిసి మంగళ వారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 8వ తేదీన ప్రారంభిస్తారని చెప్పారు. సరస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ)లో వివిధ రాష్ట్రాల నుండి వివిధ సాంస్కృతిక కళాకారులు పాల్గొంటున్నారని చెప్పారు. సరస్ కు సందర్శించే వారికి సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేస్తాయని తెలిపారు. దీనితో పాటు పిల్లలకు వినోదాన్ని పంచే పార్కును ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విభిన్న ఆహార పదార్థాలు, విభిన్న రుచులతో ఆహ్లాదం చేయనున్నాయని, కుటుంబం యావత్తు కొంత సమయం ఆనందం, సంతోషంతో గడిపే మంచి వాతావరణం వుంటుందన్నారు. ఆరు వందల మందికి పైగా చేనేత, హస్త కళాకారులు, సాంస్కృతిక కళాకారులు వస్తున్నారని చెప్పారు. సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు వంటి ఉత్పత్తులు ప్రదర్శన, విక్రయం జరుగుతుందన్నారు. వివిధ రాష్ట్రాల హస్త కళలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు, సాంస్కృతిక కార్యక్రమాలుతో చక్కని వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. దేశంలో ఇతర ప్రాంతాల్లో ఆయా డ్వాక్రా సంఘాలు తయారు చేస్తున్న ఉత్పత్తులను గురించి తెలుసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. 125 ప్రదర్శన శాలలలో రాష్ట్రం నుండి ఏర్పాటు చేస్తుండగా, 125 ప్రదర్శన శాలలలో ఇతర రాష్ట్రాలకు చెందిన సామాగ్రిని ప్రదర్శించనున్నారని తెలిపారు. 50 స్టాల్ లలో ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వివరాలను ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. నాలెడ్జి పెవిలియన్ ఏర్పాటు చేస్తూ ప్యాకింగ్, మార్కెటింగ్ తదితర అంశాలపై ప్రతి రోజు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విమెన్ ఫ్రెండ్లీ, ఎకో ఫ్రెండ్లీ వాతావరణంలో నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసామని వివరించారు.

**ఏ.టి.యం ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్...**

సరస్ ప్రాంగణంలో మొబైల్ ఏ.టి.యంను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అఖిల భారత డ్వాక్రా బజార్ లో పాల్గొని విక్రయాలు చేసి నగదును డిపాజిట్ చేయడం, విత్ డ్రా చేయుటకు ఇది దోహదం చేస్తుందని చెప్పారు. ఆరుగురు బ్యాంకింగ్ కరస్పాండెంట్ లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, సెర్ప్ డైరెక్టర్ పద్మావతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయలక్ష్మి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా పంచాయతీ అధికారి బి.వి.నాగ సాయి కుమార్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



# గురజాలలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**గురజాల మేజర్ న్యూస్:** పలనాడు అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో గురజాలలోని ప్రభుత్వ ఉన్నత క్రీడా మైదానంలో మంగళవారం తెలుగు రాష్ట్రాల అర్చక పురోహిత క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు క్రికెట్ మ్యాచ్లు నేటి నుంచి శనివారం వరకు ఐదు రోజులపాటు గురజాలలో ఏ ఫుల్ బీపుల్ ప్రకారంగా జరుగుతాయని నిర్వాహక కమిటీ వారు తెలిపారు క్రికెట్ మ్యాచ్ వీళ్ళల్లో విజేతలకు మొదటి బహుమతి 25000 రెండవ బహుమతి 15000 అందజేస్తామని వారు తెలిపారు నేడు మ్యాచీలుభద్రాచలం రేపల్లె ఆడగా రేపల్లె విజయం సాధించిందని తెలిపారు రెండవ మ్యాచ్ కాకినాడ నందిగామ మ్యాచ్లు ఆడగా నందిగామ విజయం సాధించిందని తెలిపారు మూడవ మ్యాచ్ రేపల్లె బాపట్ల ఆడగా రేపల్లె విజయం సాధించిందని తెలియజేశారు నాలుగో మ్యాచ్ కాకినాడ భద్రాచలం ఆడగా కాకినాడ విజయం సాధించిందని తెలియజేశారు ఐదో మ్యాచ్ నందిగామ బాపట్ల ఆడగా నందిగామ విజయం సాధించిందని తెలియజేశారు గెలిచిన జట్లకు ప్రతి ఒక్క మ్యాచ్ లోను బెస్ట్ బౌలర్ బెస్ట్ బ్యాట్స్మెన్ మెమొంట్లో అందజేశారు

# అనుమతులు లేని నిర్మాణాలు జరగకుండా చూడాలి

**- నిబంధనల మేరకే ఫ్లెక్సీల తొలగింపు.. - కమిషనర్ అప్పలనాయుడు**

**తెనాలి, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరగకుండా చూడాలని వార్డు ప్లానింగ్ సెక్రటరీలు, టౌన్ ప్లానింగ్ సిబ్బందినీ మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు ఆదేశించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ప్లానింగ్ సెక్రటరీలు టౌన్ ప్లానింగ్ సిబ్బంది మున్సిపల్ లైసెన్స్ సర్వేయర్లు, బిల్డర్లు, టౌన్ ప్లాన్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్ వాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిపిఎస్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో జరుగుతున్న ఆలస్యమనకు గల కారణాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీర్లు లైసెన్స్ సర్వేలు బిల్డర్లు లేవనెత్తిన సందేహాలు, సమస్యలపై చర్చించారు. మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు మాట్లాడుతూ బిపిఎస్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ ను వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. ప్లానింగ్ సెక్రటరీలు టౌన్ ప్లాన్స్ సిబ్బంది ఆయా ప్రాంతాల్లో అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణపై దృష్టి సారించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణ పరిధిలో ఫ్లెక్సీలు హోర్డింగులు ఏర్పాటు పై ఎప్పటికప్పుడు చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలు , మున్సిపల్ లైసెన్స్ సర్వేయర్లు,టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులకు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన సదస్సు

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు వారి ఆదేశాల మేరకు నేడు జనవరి 6న మంగళవారం రోజున మండల న్యాయ సేవాధికార సంస్థ పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో పిడుగురాళ్ల లెనిన్ నగర్ జిల్లా పరిషత్తు హైస్కూల్ నందు పిడుగురాళ్ల కోర్టు న్యాయమూర్తి టి ప్రవళిక సూచనల మేరకు పిడుగురాళ్ల మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ (మాదక ద్రవ్యాలు) వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించే సదస్సు జరుగినది. ఈ సదస్సులో పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కమదన కుమారస్వామి మాట్లాడుతూ.. పిడుగురాళ్ల మండల న్యాయ సేవా అధికారుల సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ ( మాదకద్రవ్యాలు ) వాడకం వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించే సదస్సులు జరుగుతున్నాయి. ఇందులో విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండి దేశ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. గంజాయి, బ్రౌన్ షుగర్ వంటివి అలవాటు చేసుకుంటే కుటుంబాలు నాశనం అవుతాయని, జీవితాలు పాడు చేసుకుంటారని హెచ్చరించారు. మైనర్లు డ్రగ్స్ వాడితే చట్టపరంగా శిక్షలు ఉంటాయని, చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని వివరించారు. యువత సెడుమార్గంలో వెళ్లకుండా, మంచి మార్గంలో నడవాలని, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులు పిడుగురాళ్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో పాఠశాలల్లో జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా యువతను మత్తు పదార్థాల భారీ నుంచి రక్షించడమే వీటి లక్ష్యం అన్నారు. దీనిలో భాగంగా బార్ అసోసియేషన్ సెక్రటరీ కె వెంకటేశ్వర్లు, స్కూల్ హెడ్మాస్టర్ యన్ నాగేశ్వరరావు, టీచర్స్ షేక్ ఖాసిం పీరా, దేవదాస్, టీచర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువనేత నారా లోకేష్ స్ఫూర్తితో ముందుకు సాగుతాం

**- గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు - ఎం పి ఎల్ -4 సీజన్ క్రికెట్ పోటీల సందర్శన**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** యువనేత నారా లోకేష్ స్ఫూర్తితో ముందుకు సాగుతామని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ ,విద్యాశాఖాల మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళగిరిలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (భోగి ఎస్టేట్స్) లో ఎం పి ఎల్ –4 సీజన్ క్రికెట్ పోటీలు ఉల్లాస భరితంగా కొనసాగుతున్నాయి. మంగళవారం 17వ రోజు క్రికెట్ పోటీలను తిలకించేందుకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ప్రత్యేకంగా విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, స్టేడియం నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు. తొలుత క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ గారు ఆధ్వర్యంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల వివరాలతో రూపొందించిన గ్యాలరీని తిలకించారు. అనంతరం కొద్దిసేపు క్రికెట్ మ్యాచ్ ను వీక్షించారు. మ్యాచ్ విరామ సమయంలో క్రికెట్ పిచ్ ను పరిశీలించి కాసేపు ఎమ్మెల్యే వెంకటరాజు సరదాగా క్రికెట్ ఆడారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటరాజు మీడియాతో మాట్లాడుతూ... మంగళగిరి నియోజకవర్గంలో ప్రియతమ యువ నాయకులు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గారు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే వీటితో పాటు మంగళగిరి నియోజకవర్గంలో యువతను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలను నిర్వహించడమే కాకుండా పెద్ద మొత్తంలో నగదు బహుమతులను అందించడం గొప్ప విషయమని కొనియాడారు. నారా లోకేష్ గారు నియోజకవర్గంలో చేపడుతున్న కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని తమ నియోజకవర్గంలోనూ యువతను ప్రోత్సహించేందుకు ఈ తరహా పోటీలను నిర్వహించుకునేందుకు కార్యాచరణ రూపొందించుకుంటామని పేర్కొన్నారు. నారా బ్రాహ్మణి గారి జన్మదినమైన డిసెంబర్ 21న ప్రారంభమైన ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రియతమ యువ నాయకులు నారా లోకేష్ గారి జన్మదినమైన జనవరి 23 తో ముగుస్తుందన్నారు. ముందస్తుగా నారా లోకేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే వెంకటరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఎంవి సత్యనారాయణ, స్టేడియం నిర్వాహక ప్రతినిధులు ఆకుల ఉమామహేశ్వరరావు, ఏఎంసి వైస్ చైర్మన్ యర్రగుంట్ల భాగ్యారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పేకాట స్థావర్లపై పోలీసుల మెరుపు దాడి

**రొంపిచర్ల రూరల్ మేజర్ న్యూస్:** రొంపిచర్ల మండలం విప్పర్ల సమీపంలోని సుబాబుల తోటలో అక్రమంగా పేకాట ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ లోకేశ్వర రావు తెలిపారు. విశ్వస నీయ సమాచారం మేరకు దాడి నిర్వహించి నింది తులను అదుపు లోకి తీసుకున్నట్లు చెప్పారు. వారి వద్ద నుంచి రూ.7,100 నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇలాంటి చర్యలపై ఎలాంటి సడలింపు ఉండదని ఎస్ఐ హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## ప్రణామ్ పేట్రియాట్స్ గ్రంధావిష్కరణ



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరులో ప్రారంభమైన జరుగుతున్న మూడవ ప్రపంచం తెలుగు మహాసభలలో జనవరి 5 2026 సోమవారం మధ్యాహ్నం దివ్యశ్రీ డా. నందమూరి తారక రామా రావు ప్రధాన వేదిక ప్రాంగణంలో జరిగిన ముగింపు సమారోహ కార్యక్రమంలో ముఖ్య అతిధి గౌరవనీయ మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారి చేతుల మీదుగా గుంటూరుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రాఘవ రావు బి పాత్రుని గారు రచించిన ప్రణామ్ పేట్రియాట్స్ అనే దేశ భక్తుల జన్మ దిన వరుసలో సంకలన గ్రంధం ఆవిష్కరింపబడింది . ఇటువంటి వారి నుంచి తగు స్ఫూర్తిని పొంది దేశ భక్తుల పట్ల గౌరవం పెంపొందించు కోవాలని తెలుగు పఠించే వారే కాకుండా అన్ని రంగాల వారు తెలుగు భాషను అభ్యసించి తెలుగు భాషలో మాట్లాడి ఇంట్లో వ్యవహారికంగా తెలుగును ఉపయోగించి తెలుగు భాషాభివృద్ధికి ఉపయోగపడాలని వక్తలు తమ ఉపన్యాసంలో తెలియపరిచారు. ఈ సభలో డా గజల్ శ్రీనివాస్ గారు , శ్రీ రామ చంద్ర రాజు గారు , డా యార్లగడ్డ లక్ష్మ ప్రసాద్ గారు తదితరులు పాల్గొని సభను జయప్రదం చేశారు .

## గురజాలలో క్రిెట్ టోర్నమెంట్ ప్రారంభం



**గురజాల మేజర్ న్యూస్ :** పలనాడు అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో గురజాలలోని ప్రభుత్వ ఉన్నత క్రీడా మైదానంలో మంగళవారం తెలుగు రాష్ట్రాల అర్చక పురోహిత క్రిెట్ టోర్నమెంట్ ప్రారంభించారు క్రిెట్ మ్యాచ్లు నేటి నుంచి శనివారం వరకు ఐదు రోజులపాటు గురజాలలో ఏ ఫుల్ బీపుల్ ప్రకారంగా జరుగుతాయని నిర్వాహక కమిటీ వారు తెలిపారు క్రిెట్ మ్యాచ్ ఇళ్లలో విజేతలకు మొదటి బహుమతి 25000 రెండవ బహుమతి 15000 అందజేస్తామని వారు తెలిపారు నేడు మ్యాచీలు భద్రాచలం రేపల్లె ఆడగా రేపల్లె విజయం సాధించిందని తెలిపారు రెండవ మ్యాచ్ కాకినాడ నందిగామ రెండు మ్యాచ్లు ఆడగా నందిగామ విజయం సాధించిందని తెలిపారు మూడవ మ్యాచ్ రేపల్లె బాపట్ల ఆడగా రేపల్లె విజయం సాధించిందని తెలియజేశారు నాలుగో మ్యాచ్ కాకినాడ భద్రాచలం ఆడదాం కాకినాడ విజయం సాధించిందని తెలియజేశారు ఐదో మ్యాచ్ నందిగామ బాపట్ల ఆడగా నందిగామ విజయం సాధించిందని తెలియజేశారు గెలిచిన జట్లకు ప్రతి ఒక్క మ్యాచ్ లోను బెస్ట్ బౌలర్ బెస్ట్ బ్యాట్స్మెన్ అమౌంట్ లో అందజేశారు.

## ఈ గవర్నెన్స్ పై శిక్షణ కార్యక్రమం




గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా పరిషత్ లోని ఏసి మీటింగ్ హాల్ లో పంచాయతీరాజ్ సిబ్బంది డిప్యూటీ డిప్యూటీ ఎంపీడీవోలు లు -అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు -సీనియర్ అసిస్టెంట్లు -జూనియర్ అసిస్టెంట్లు -పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు మొదలైన వారికి ఈ గవర్నెన్స్ పై శిక్షణ ఇవ్వడం జరిగుచున్నది . ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెరహే ని క్రిస్టినా విశిష్ట అతిథి సీఈవో జ్యోతి బస్సులు పాల్గొని మాట్లాడుతూ . మారుతున్న కాలానికి అనుగుణంగా నేడు ఉపయోగిస్తున్నటువంటి టెక్నాలజికల్ టూల్స్ ప్రతి ఒక్కరూ నేర్చుకొని విధి నిర్వహణలో అమలు చేయాలని కోరారు. తద్వారా ప్రజలకు సులభమైన రీతిలో అత్యంత వేగంగా ఖచ్చితంగమైన సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు జనవరి 1 నుంచి ఈ ఆఫీసు ద్వారానే ఫైల్స్ రన్ చేయాలని ప్రభుత్వాదేశాలు ఉన్నాయని దీనికి అనుగుణంగా అందరూ ఈ విషయాలపై తర్ఫీదు పొందాలని ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ప్రతి ఒక్కరు ఈ ట్రైనింగ్ ని ఉపయోగించుకొని వారి నైపుణ్యాలు పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ సిహెచ్ కృష్ణ అకౌంట్స్ ఆఫీసర్ పుల్లగూర శామ్యూల్ పాల్ అచ్చంపేట,అమరావతి, బొల్లాపల్లి,దుగ్గిరాల,కారంపూడి,మాచవరం,పొన్నూరు,మాచర్ల,నిజాంపట్నం, పెదకాకాని అమృతలూరు మండలాల నుంచి సిబ్బంది పాల్గొనగా రిసోర్స్ పర్సన్స్ గా_.శ్రీనివాసరావు కే అనురాధ , డి.రవీంద్ర బాబు , ఏ శృతి తదితరులు వ్యవహరించారు. సపోర్టింగ్ సిబ్బంది గా శిరీష రాణి మేఘన కరీముద్దీన్ శ్రీనివాసరావు డి.నాగేశ్వరరావు , ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.

# నారాకోడూరు లో కమ్యూనిటీ హాల్ ను శంకుస్థాపన చేసిన కేంద్రమంత్రి

### పెమ్మసాని చంద్రశేఖర్, పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాల. నరేంద్ర కుమార్





**పొన్నూరు, మేజర్ న్యూస్ :** పొన్నూరు నియోజకవర్గంలోని నారాకోడూరులో ఎంపీ నిధుల నుంచి రూ. 50 లక్షలతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రూమ్ 32 లక్షల నిధులతో నారాకోడూరు గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తో కలిసి గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శంకుస్థాపన చేశారు.వారు మాట్లాడుతూ నిరంతరం నారా, నందమూరి కుటుంబానికి అండగా ఉంటున్న నారాకోడూరు ప్రజలకు అభినందనలు అభినదనలు తెలిపారు.మా వద్ద ఉన్న ఎంపీ లాడ్స్ లో ప్రతి నియోజకవర్గానికి రూ. 70 లక్షలను ప్రతీ ఏటా ఇస్తూ ఉంటామన్నారు. అందులో భాగంగానే ఈ ఎన్టీఆర్ కళా వేదికకు రూ. 50 లక్షలను ఎంపీ లాట్స్ కింద అందించామన్నారు. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ లో ఒక్కోక్క స్టేట్ లో రూ.1 కోటి ఖర్చు చేస్తూ ఉన్నాము. ఒక్కొక్క గ్రామానికి రూ. 2 కోట్ల నిధులను తీసుకువచ్చాము అంటే మా ప్రాంతంపై ప్రజలపై ఎంత అభిమానం ఉందో అర్థం చేసుకోవచ్చు. నేను, నరేంద్ర రైతు కుటుంబం నుంచి వచ్చిన వారమే. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తాం. అవసరమైతే చౌహాన్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కరిస్తాము. రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకొని అవసరం లేదు. ఇకనుంచి ఎంపీ లార్డ్స్ నుంచి ప్రతి ఏటా రూ. 2 కోట్లను పొన్నూరుకి మరో రూ.2 కోట్లు తెనాలికి ఇవ్వబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఎందరో గురువులను తయారు చేసిన పుణ్యభూమి పాటిబండ్ల



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** తమ జీవితాలను ముగ్గురు రాజుల వలె ఆ దేవదేవునికి సమర్పించాలని గుంటూరు పీఠాధిపతులు చిన్నాబత్తిన భాగ్యయ్య అన్నారు. పాటిబండ్ల గ్రామంలో ముగ్గురు రాజుల మహోత్సవం మండలం నలుమూలల నుంచి వచ్చిన భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం ఆవరణలో నిర్వహించిన పండగ సమిష్టి దివ్య పూజాబలి ని పీఠాధిపతులు రేవరేండ్ చిన్నాబత్తిన భాగ్యయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటిబండ్ల గ్రామం అత్యధికమంది గురువులను తయారుచేసిన పుణ్యభూమి అని కొనియాడారు. శాంతి, సమాధానం, ప్రేమ, ఐక్యత కలిగి క్రీస్తు మార్గాన్ని అనుసరించాలని తెలిపారు. ప్రతి కథోలికులు దైవచింతనతో మెలగాలన్నారు. పూర్ణకుంభంతో భక్తులకు ఆశీస్సులు అందించారు. వేలాది మంది భక్తులు దివ్య పూజా బలిలో పాల్గొన్నారు.

### ఊరంతా సందడి.

ముగ్గురు రాజుల మహోత్సవ సందర్భంగా దేశవ్యాప్తంగా అనేకమంది కథోలికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వందమందికి పైగా విదేశీ భక్తులు ప్రత్యేక దివ్య పూజ బలిలో పాల్గొని మహోత్సవంలో సందడి చేశారు. కోలాటం, భజన, సాంప్రదాయ ముత్యాలతో కళాకారులు అలరించారు. భక్తులు కొవ్వొత్తులను సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దైవ సేవ చేస్తున్న 100 మంది మత గురువులు, మత కన్యలు, మహోత్సవంలో పాల్గొన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా నలుమూలల నుండి భక్తులు తరలివచ్చారు.



### కనుల పండవ గా తేరు ఊరేగింపు.

ముగ్గురు రాజుల మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన భారీ బాణాసంచా ఆకట్టుకుంది. పేరును బ్యాండ్ వాయిద్యాలు తో గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఎమ్మెల్యే పాల్గొని బాల యేసునుకి కొలవోత్తుల అందించారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెదకూరపాడు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ముగ్గురు రాజులకు కొవ్వొత్తులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఈదా సాంబిరెడ్డి, పెదకూరపాడు ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, వట్టి స్లాలవారెడ్డి, గ్రామ పెద్దలు, సంఘ పెద్దలు, మత కన్యలు, పాల్గొన్నారు. సీఐ పత్తిపాటి సురేష్, ఎస్సై గిరిబాబుల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

### యూరియా అధిక ధరలకు అమ్మితే చట్ట పరమైన చర్యలు తప్పవు

## జిల్లా వ్యవసాయ అధికార్రి - జగ్గరరావు

**నరసరావుపేట మేజర్ న్యూస్:** నరసరావుపేట సబ్ డివిజన్ లో ఉన్న ఎరువుల డీలర్లు కీ జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యం లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని, దీనిని ఎవరు ఉపేక్షంచిన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ఫోక్ (ఎఫ్ సి ఓ)1985 చట్ట ప్రకారం ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్ అప్డేట్ చేసుకోవాలన్నారు. ఐఎఫ్ఎంఎస్ స్టాక్ కి గోడౌన్ స్టాక్ కి సరి పోవాలి అని తెలిపారు. ఎరువుల గోడౌన్ అన్ని చోట్ల స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి, స్టాక్ వివరము లు అప్డేట్ చేయలని తెలిపారు. _.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ యూరియా స్టాక్ వివరములు మరియు పది రోజులలో రాబోయే స్టాక్ వివరము లతో కూడిన స్టాక్ బోర్డు ప్రతి ఎరువుల షాప్ నందు పెట్టలని తెలియచేశారు. జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం సహాయ వ్యవసాయ సంచాల కులు వి. హనుమంతరావు మాట్లాడుతూ డీలర్ ఫారం ఓ ఇంక్లూషన్ కి ఆగిలే లాగిన్ ద్వారా వారి లాగిన్ లో ఎప్పటికి అప్పుడు అప్లై చేసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరా వుపేట , రొంపిచర్ల మండల వ్యవసాయ అధికారులు, జిల్లా ఎరువుల అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, నరసరావుపేట పట్టణ ఎరువుల డీలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, సబ్ డివిజన్ ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ల సంక్షమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## అంబేద్కర్ యువజన ఆటో యూనియన్ పాయింటును ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్:** ఆటో డ్రైవర్లకు అన్ని విధాలా అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. పట్టణంలో అంబేద్కర్ యువజన ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ పాయింటును ఆయన మంగళ వారం ఉదయం ఘనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో డ్రైవ ర్లు సమాజానికి కీలకమైన సేవలు అందిస్తున్నా రని, వారి జీవన భద్రత, సంక్షమం కోసం ప్రభు త్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం ఎప్పటికప్పు డు గుర్తించి పరిష్కరిస్తుందని, వారి హక్కుల పరి



రక్షణకు తమ వంతు సహకా రం అందిస్తామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఏర్పాటు చేసిన ఈ యువజన ఆటో యూనియన్ పాయింటు ద్వారా డ్రైవర్లకు విశ్రాంతి, పరస్పర సహకారం, ఐక్యత మరింత పెరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటువంటి యూనియన్ పాయింట్లు ఏర్పాటుచేయడం ద్వారా ఆటో డ్రైవర్లలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆయన అన్నారు. నరసరావుపేట నియోజక వర్గంలోని 1422 మంది ఆటో డ్రైవర్లకు ఒక్కొ క్కరికి 15000/- చొప్పున రూ 21,33,000/- ఆటో డ్రైవర్ల ఖాతాలలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవా డ అరవింద బాబు తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గం పరిధిలోని ఆటో డ్రైవర్లకు ఏ చిన్న కష్టం వచ్చిన నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యలపై ప్రభుత్వం సానుకూలం గా స్పందిస్తోందని, యూనియన్ పాయింటు ప్రారం భంతో డ్రైవర్లకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, యూనియన్ ప్రతినిధులు సయ్యద్ బాజీ, స్థానిక నాయకులు, సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంటూరు వెస్ట్ ఎల్లప్పుడూ బెస్ట్. పార్టీ బలం, బలగాన్ని మరింత పెంచాలి

**ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం (శ్రీనివాసరావుపేట మెయిన్ రోడ్)లో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం నుండి వచ్చిన ఉత్తమ కార్యకర్తల ప్రశంస పత్రాలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేతుల మీదుగా మంగళవారం కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 66 మంది యూనిట్, బూత్ ఇంచార్జీలు ఈ ప్రశంస పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ,తెలుగుదేశం పార్టీలో ఉత్తమ కార్యకర్తలుగా గుర్తింపు పొందడం ఎంతో గర్వకారణమని, పని చేయడమే కాకుండా ఆ పనికి తగిన గుర్తింపు లభించినప్పుడే నిజమైన సార్ధకత కలుగుతుందన్నారు. నిర్విరామంగా తెలుగుదేశం జెండాను మోస్తూ, పార్టీ విలువలను కాపాడుకుంటూ సమాజ సేవకు అంకితమై పనిచేస్తున్న ప్రతి నాయకుడికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం నుంచి, పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దగ్గర నుంచి వచ్చిన ఈ ప్రశంస పత్రాల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో రావడం ఎంతో శుభపరిణామమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.“గుంటూరు వెస్ట్ ఇస్ ఆల్వేస్ బెస్ట్c అని గర్వంగా పేర్కొంటూ, గత ఎన్నికల్లోనే పార్టీ బలం, బలగం ఎంత బలంగా ఉందో చూపించామని గుర్తు చేశారు. ఈ ప్రశంస పత్రాలు అందుకోని వారు ఉత్తమ



కార్యకర్తలు కాదనే భావన ఏమాత్రం లేదని స్పష్టం చేస్తూ, 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో నిర్దేశించిన పాయింట్లు సమర్ధవంతంగా ప్రజల వరకు తీస్కుల్లిన వారికే ఈసారి గుర్తింపు లభించిందన్నారు. తెలుగుదేశం పార్టీ జెండా కిందకు వచ్చిన ప్రతి ఒక్కరూ ఉత్తమ కార్యకర్తలేనని, అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పార్టీలోకి వచ్చిన లక్ష్యం, ప్రజాసేవ అనే భావనను ఎప్పటికీ మర్చిపోకుండా, పార్టీ గౌరవాన్ని, ఔన్నత్యాన్ని కాపాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఉత్తమ కార్యకర్తలుగా గుర్తింపు పొందిన వారికి రెట్టింపు బాధ్యత ఉందని, ఎన్నికల సమయంలోనే కాకుండా ప్రతి రోజు పార్టీ విలువలను తమ ప్రవర్తనతో, మాటలతో ప్రజలకు చాటిచెప్పాలని హితవు పలికారు.

# భూ హక్కులకు భరోసా పశర్లపాడులో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



**రెంటచింతల మెజర్ న్యూస్:** రెంటచింతల మండలంలోని పశర్లపాడు గ్రామంలో రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీ భూమి ఉ మీ హక్కు కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన భూ యజమానులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ, భూ యజమానుల హక్కులను పరిరక్షంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. భూమికి సంబంధించిన రికార్డులు స్పష్టంగా ఉండడం వల్ల రైతులకు రుణాలు, ప్రభుత్వ పథకాలు పొందడంలో సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు.భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమే మీ భూమి ఉ మీ హక్కు కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గ్రామీణ రైతుల సంక్షమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐపియం ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన డైరెక్టర్




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** వైద్య ఆరోగ్యశాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఐపీఎం డిపార్ట్ మెంట్ 2026 కాలమాని ని నేడు తాడేపల్లిలోని ఏపీ శాక్ కార్యాలయంలో ఐపిఎం డైరెక్టర్_ నీలకంఠారెడ్డి ద్వారా ఆంధ్రప్రదేశ్ ఐపియం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్_ నీలకంఠారెడ్డి ఐఏఎస్ వారు మాట్లాడుతూ ఐపిఎం ద్వారా ప్రజలకు ఎంతో మెరుగైన సేవలు అందించడానికి డిపార్ట్ మెంట్ కు పూర్వవైభవాన్ని తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని, అలాగే డిపార్ట్ మెంట్ లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించడానికి ప్రాధాన్యతనిస్తానని సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు, రాష్ట్ర కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, అసోసియేట్ ప్రెసిడెంట్ సప్పా శ్రీనివాస్, జయప్రకాష్, అఖిల్, శివకుమార్, భాస్కర్ రావు, అనిల్, ధనలక్ష్మి, వెంకట్రావు, రామకృష్ణ, సత్యనారాయణ, యోగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ



**పెదకూరపాడు,మేజర్ న్యూస్:** పెద్దమక్కన,లింగంగుంట్ల గ్రామాలకు చెందిన వికలాంగులకు స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీవ్యాల్ ట్రై సైకిళ్లు సమకూర్చారు.రాష్ట్ర ఉపాధ్యా య సంఘం మండల ప్రధాన కార్యదర్శి షేక్ న్యామతుల్లా వికలాం గులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఫౌండేషన్ ప్రతినిధి కడియాల శివప్రసాద్ దృష్టికి తీస్కుళ్లారు.కడియాల శివప్రసాద్ వెంటనే స్పందించి ట్రై సైకిళ్ళను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా న్యామతుల్లా ఫౌండేషన్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు చాలా మంచి కార్యక్రమాలు చేస్తున్నారని అన్ని గ్రామాల ప్రజలు కొనియాడుతున్నారు.

# రంగారెడ్డి పాలెం గ్రామ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్:** నరసరావుపేట మండలం రంగారెడ్డి పాలెం గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరస రావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు కి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ జాన్ సైదా కి రంగారెడ్డి పాలెం గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన భూమి మన చేతికి గత వైసిపి ప్రభుత్వం లో పిచ్చి తుగ్లక్ పాలన నడిచింది. రాళ్లపైన పుస్తకాల పైన పేపర్ల పైన స్కూల్ బోర్డులు పైన బల్లాల పైన ఇచ్చిన మొబైల్స్ లోనూ ప్రతి దానిపై వైస్సార్సీపీ ముద్ర కనపడాలని తపనకి రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారు. ఉమ్మడి కూటమి ఏర్పడిన తర్వాత ప్రతి ప్రగతి లోనూ రాజ ముద్ర తోటే ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి కూటమి ప్రయాణిస్తుం దని తెలియజేశారు. అనంతరం రంగారెడ్డి పాలెం గ్రామ ప్రజలకు రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను ఎమ్మెల్యే ఎమ్మెల్యే అరవింద బాబు టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జాన్ సైదా కలిసి గ్రామ రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పులిమి రామిరెడ్డి, బండారుపల్లి విశ్వేశ్వర రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కల్చరల్ డైరెక్టర్, గ్రామ నేతలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ ఎన్ జి ఓస్ కేలండర్ ఆవిష్కరణ



**ముప్పాళ్ళ , మేజర్ న్యూస్ :** ఏపీ ఎన్జీవోస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎంపీడీవో పి రత్నం , సత్తెనపల్లి తాలూకా యూనిట్ ఏపిఎన్జీవో అధ్యక్షులు పెండెం మణి రావు లు ఆవిష్కరించారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అప్పారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సందెపోగు శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ పి రాంబాబు, కార్యవర్గ సభ్యులు దేవేంద్ర, గంటా శ్రీనివాసరావు, బి కొండలరావు, ప్రసన్నాంజనేయులు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆస్తిని తన సొంత ఆస్తిగా భావించిన జగన్



**తాడికొండ మేజర్ న్యూస్:** గత ప్రభుత్వాల్లో ప్రజల ఆస్తిని తన సొంత ఆస్తిగా భావించి పట్టాదారు పాసుపుస్తకాల పైన, భూమి సరిహద్దుల రాయి పైన, జగన్మోహన్ రెడ్డి తన బొమ్మను ముద్రించుకొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి రైతులకు ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపేలా చేశాడని తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ వైసిపి పార్టీపై నిప్పులు చెరిగారు. మంగళవారం నాడు మేడికొండూరు మండలం విశదళ గ్రామంలో రైతులకు పట్టాదార పాస్ పుస్తకాలు అందజేస్తూ, కూటమి ప్రభుత్వంలో రైతులు ఆనందంగా ఉన్నారని, నేడు రైతులకు ప్రభుత్వపు రాజముద్ర ముద్రించి రైతులకు అందజేయడంతో, పట్టాదారు పాస్ పుస్తకం తీసుకొని రైతులు ప్రశాంతంగా నిద్రపోతున్నారని శాసనసభ్యులు అన్నారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రైతులకు రాజముద్ర ముద్రించి పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తానని హామీ ఇచ్చి నేడు ఆ హామీని నెరవేర్చారని, ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి ఆ పార్టీ నాయకులు అవాకులు చవాకులు పేలకుండా రాష్ట్ర భవిష్యత్తు కొరకు ప్రభుత్వంతో కలిసి ముందుకు నడవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, మండల ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## ఓబులేసునిపల్లెలో పొలంపిలుస్తుంది కార్యక్రమం





**దుర్గి మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దుర్గి మండల పరిధిలోని ఓబులేసునిపల్లె గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల వ్యవసాయ అధికారి వై. అమీర్ రెడ్డి క్షేత్ర స్థాయిలో పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కంది, మొక్కజొన్న, వరిగలు పంటలను పరిశీలించారు. ప్రస్తుతం మొక్కజొన్న పంటలో ఎలాంటి చీడపీడలు, పురుగుల ప్రభావం కనిపించలేదని, పంట ఆరోగ్యకరంగా ఉందని వ్యవసాయ అధికారి తెలిపారు. కంది పంట కూడా ఆశాజనకంగా ఉందని, మెట్ట కందులకు ఎకరానికి 6 నుంచి 7 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే వరిగలు పంట కూడా మంచి స్థితిలో ఉందని, ఎకరానికి సుమారు 10 క్వింటాళ్ల దిగుబడి ఆశించవచ్చని తెలిపారు. వరిగల సాగుతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చని రైతులకు సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వరిగలు, రాగి, కొర్రలు, సామలు వంటి పోషక విలువలు గల పంటలను సాగు చేయడం ద్వారా రైతులు మంచి లాభాలు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఓబులేసునిపల్లె గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి వి ఏ ఏ టి. దిలీప్ చంద్‌తో పాటు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గీతమ్స్ లో మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ - 2026 ప్రతిభా పరీక్షల విజేతలకు బహుమతి ప్రధానం.



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి సందర్భంగా మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ - 2025 ప్రతిభా పరీక్షను ఎం..ఆర్ అండ్ కే.ఎల్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో గత నెలలో 3వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి క్లాస్ కు ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు(2000,1500,1000) నగదు ప్రోత్సాహక బహుమతి మరియు మెమొంటోస్ మరియు నాలుగవ, ఐదవ స్థానాల్లో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు సోమవారం పాఠశాలలో విజేతలకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం కృష్ణవేణి, డైరెక్టర్స్, విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రాణహాని ఉందని ఎస్పీని ఆశ్రయించిన సాంబశివరావు, రమణ దంపతులు



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** మాకు జిల్లా కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నా మా స్థలాన్ని ఆక్రమించడానికి వచ్చి మమ్మల్ని బెదిరిస్తున్నారని మంగళవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ను చల్లావారి పాలెం చెందిన పూజల సాంబశివరావు,రమణలు దంపతులు ఆశ్రయించారు. అరండలపేట కు చెందిన కాట్రపాటి వెంకటప్పయ్య వద్ద1976 లో గాదిరెడ్డి కోటేశ్వరరావు ఎకరం నాలుగు సెంట్లు లీజుకు తీసుకొని కూరగాయలు పండించుకుంటూ అదే స్థలాన్ని1981 కొనుక్కొని పెద్ద కుమార్తె అయిన పూజల రమణకి పసుపు, కుంకుమ క్రింద ఇచ్చినట్లు తెలిపారు. 1100 గజాలలో శ్రీ కాళేశ్వర దేవస్థానం ఏర్పాటు చేశామని, మిగిలే స్థలాన్ని కౌలుకిచ్చి వచ్చిన డబ్బుతో కొంతమంది దాతల సహకారాలతో నూతన గుడి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. స్థలంలో రేకుల షెడ్డులో కేదారేశ్వర స్వామి విగ్రహం అమ్మవారి విగ్రహం, శివలింగం, వినాయక స్వామి విగ్రహం పెట్టి నిత్యం పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం శివ పార్వతి, గూడూరి లక్ష్మనారాయణ, నడింపల్లి ప్రసాదు, నాగరాజు, అనిల్, కారంపూడి లక్ష్మణ్, వనమా గీత మురళి,జంధ్యాల హరిబాబు, గోపిలు స్థలం వద్దకు వచ్చి పడగొట్టి ఈ స్థలము మాది మీరు వెళ్లిపోవాలని, మమ్మల్ని భయభ్రాంతులకు చేసి, బెదిరిస్తున్నట్లు తెలిపారు. వారి నుండి మాకు ప్రాణహాని ఉందని జిల్లా ఎస్పీని కలిశారు.

# స్వచ్ఛతే సంక్రాంతి సందేశం ప్రజా ఉద్యమంగా మారాలి శుభ్రత చదలవాడ అరవింద బాబు

### శుభ్రత అనేది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదు ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత - చదలవాడ



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్:** స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీ కార్యక్ర మంలో భాగంగా నరసరావుపేట మండలం జొన్నల గడ్డ గ్రామంలో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందన ను పొందింది. సంక్రాంతి పండుగను శుభ్రతతో ముడిపెట్టి ప్రజల్లో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని శుభ్రత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. స్వయంగా చెత్తను తొలగిస్తూ, గ్రామ ప్రదేశాలను శుభ్రం చేయడంతో పాటు స్వచ్ఛతపై ప్రజలకు బలమైన సందేశం ఇచ్చా రు. శుభ్రత ఒక్కరోజు కార్యక్రమం కాదని అన్నారు. శుభ్రత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. ఇది ఒక్కరోజుతో ముగిసే కార్యక్రమం కాదు, నిరంతర ప్రజా ఉద్యమంగా మారాలి" అని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమ వుతుందని అన్నారు.



పండుగల్లో ప్రత్యేక జాగ్రత్తలు అవసరం సంక్రాంతి వంటి పండుగల సమయంలో చెత్తను ఎక్కడికక్కడ వేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతాయని ఎమ్మెల్యే ఆందో ళన వ్యక్తం చేశారు. చెత్తను గ్రామ పంచాయతీ వాహనాలకే అప్పగించాలన్నారు. రహదారులు, కాలువలు, ఖాళీ స్థలాల్లో పడేయరాదని ప్రజలకు సూచించారు. పండుగల ఆనందంతో పాటు శుభ్రతను కూడా పాటించాలని పిలుపుని చ్చారు. స్వచ్ఛ సంక్రాంతి లక్ష్యం ఇదే సంక్రాంతి పండుగను కేవలం సంప్రదాయాలకే పరిమితం చేయకుండా, శుభ్రతతో కూడిన పండుగ గా జరుపుకోవడమే స్వచ్ఛ సంక్రాంతి ప్రధాన ఉద్దేశం అని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను దూరం చేయవచ్చని, ప్రజా ఆరోగ్యం మెరుగుప డుతుందని అన్నారు. అనతరం జొన్నల గడ్డ గ్రామంలోని రైతులకు రాజముద్రలతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ జానీ సైదా, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, ఎంపీడీవో కృష్ణకుమారి, ఏపీవో కోటేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైనిక కుటుంబాల సంక్షమానికి ఎన్‌సిసి క్యాడెట్ల విరాళం అందజేత

- జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా చేతుల మీదుగా వీరాళం అందజేసిన ఎన్‌సిసి కాడేట్లు
- సైనిక కుటుంబాల పట్ల క్యాడెట్లు చూపిన చొరవ ప్రశంసనియం మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్:** స్థానిక నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల 05- కాయ్ , ఎన్‌సిసి విభాగానికి చెందిన క్యాడెట్లు సైనిక కుటుంబాల సంక్షమం కోసం స్వచ్ఛందంగా విరాళా లు సేకరించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన ఫండ్ ద్వారా క్యాడెట్లు మొత్తం రూ. 30,181 సేకరించిన్న ఆ మొత్తాన్ని కలెక్టర్ డా. కృత్తికా శుక్లా చేతుల మీదుగా జిల్లా సైనిక సంక్షమ అధికారిణి సుశీల కి అందజేశారు. కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు చొరవతో, ప్రిన్సిపాల్ డా.ఎస్. వెంకటేశ్వర్లు అధ్యక్షతన, ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ మెడికొండ రాజేష్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం లో కాడేట్స్, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాడెట్ల సేవాభావాన్ని కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా కలెక్టర్ డా. కృత్తికా శుక్లా మాట్లాడుతూ దేశ రక్షణలో సేవలందిస్తున్న సైనికుల కుటుంబాల పట్ల



ఎన్‌సిసి క్యాడెట్లు చూపుతున్న సేవాభావం అభినందనీయమని పేర్కొన్నారు. యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఎన్‌సిసి కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది యువతకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ చదువుతో పాటు సమాజ సేవలో ముందుండే ఎన్‌సిసి క్యాడెట్లు కళాశాలకు గర్వకారణమని అన్నారు. సైనిక కుటుంబాల పట్ల క్యాడెట్లు చూపిన చొరవ ప్రశంసనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమా లకు కళాశాల యాజమాన్యం సంపూర్ణ సహకా రం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ప్రిన్సిపాల్ డా. ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థు ల్లో క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం పెంపొందించ డమే కళాశాల ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఎన్‌సిసి ద్వారా విద్యార్థులు బాధ్యతాయు తమైన పౌరులుగా ఎదుగుతున్నారని పేర్కొంటూ, విరాళాల సేకరణలో పాల్గొన్న క్యాడెట్లందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ కాడేట్లు సిహెచ్. మణికుమార్, పి.గీతా, ఎన్. సాహిత్య రెడ్డి, బి. కిషోర్ బాబు, .గురు సాయి, పి.లిఖిత నందిని,డి. సమీరా,డీ. కావ్యశ్రీ లు పాల్గొన్నారు.

## నెల్లూరు సెంట్రల్ జైల్లో పిన్నెల్లి. రామకృష్ణారెడ్డిని పరామర్శించిన వైఎస్ఆర్సిపి నాయకులు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త అంబటి. మురళీకృష్ణ

**పొన్నూరు, మేజర్ న్యూస్ :**కూటమి ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులో జైల్లో బంధించబడిన మాజీ శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరులు వెంకటరామిరెడ్డి లను మంగళవారం నెల్లూరు సెంట్రల్ జైల్లో మాజీ మంత్రి రోజా మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పరామర్శించారు. అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గం ఉమ్మడి గుంటూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎంతో బలమైన నియోజకవర్గమని,అంతేకాకుండా పిన్నెల్లి కుటుంబం వారి చిన్నాన్న, పెద్ద నాన్న కూడా రాజశేఖరరెడ్డి మద్దతుతో శాసనసభకు పోటీ చేయడం ఆ తరువాత అప్పటికే జడ్పిటిసిగా పనిచేస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శాసనసభ్యుడుగా పోటీ చేయడం గెలవడం అనేక పర్యాయాలు జరిగిందన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి కూడా జగనన్నకు మద్దతుగా రామకృష్ణారెడ్డి ప్రతిపక్షంలో పోరాటం చేయడం అధికారంలో ఉన్నప్పుడు చేదోడు వాదోడుగా ఉన్న ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన బలమైన నాయకులని అన్నారు. తెలుగుదేశం ఆ నియోజకవర్గంలో రామకృష్ణారెడ్డికి ఎప్పుడు కూడా సరైన పోటీ ఇవ్వలేక విడతకు ఒక నాయకుడిని అంజిరెడ్డి, బ్రహ్మారెడ్డి, చలమారెడ్డి, పున్నారెడ్డి, దుర్గంబ, మధు ఇలా అనేకమంది నాయకులను పోటీకి పెట్టినప్పటికీ ఫలితం లేకపోవడంతో బరితెగించి మొన్న ఎన్నికల్లో పోలీసును ఉపయోగించి ఈవీఎంలు అక్రమాల ద్వారా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ని ఓడించిందని ఆయన అన్నారు .అప్పటికి చాలదు అన్నట్లు తెలుగుదేశం లో ఇరు వర్గాల మధ్య జరిగిన ఒక హత్య కాండను పోలీస్ శాఖ అధికారికంగా తెలుగుదేశంలో వర్గాల వల్ల ఈ హత్య జరిగిందని ప్రకటించినప్పటికీ ప్రభుత్వం ఈ కేసులో ఆయనను ఇరికించడమే గాక వారిపై కక్ష సాధింపు చర్యలు చేపట్టిన సంగతి జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా అందరికీ తెలిసిన విషయమే ఈ కేసు విషయంలో సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడం తర్వాత టెక్నికల్ రీజన్స్ వల్ల బెయిల్ తాత్కాలికంగా రద్దుచేసి కోర్టుకి లొంగిపొమ్మని సూచించిన రోజున మాచర్లలో ఆప్రజాస్వామికంగా అప్రకటిత కర్ఫ్యూ విధిస్తూ భయభ్రాంతులను చేస్తూ పోలీసులు చేసిన హంగామా రాష్ట్ర ప్రజలందరికీ గుర్తుండే విషయం తెలిసిందే . అంతే కాకుండా ఇప్పటికీ 27 రోజుల నుంచి నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న రామకృష్ణారెడ్డి సోదరులకు కోర్టు ప్రత్యేక సదుపాయాలు కల్పించమని ఆదేశించినప్పటికీ బేకాతరు చేస్తూ వారికి ఇంతవరకు కోర్టు చెప్పిన విధంగా సరైన ఆహారం ఇవ్వకుండా కోర్టు దిక్కారానికి అధికారులు పాల్పడడానికి కూటమి ప్రభుత్వ కారణమని ఆయన ఆరోపించారు. సరైన ఆహారం ఇవ్వక నైతికంగా పిన్నెల్లి మనోధైర్యాన్ని దెబ్బతీసి జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలహీనపరచాలన్న కూటమి ప్రభుత్వం కుట్రలు కొనసాగవని ఆయన అన్నారు. అంతేకాకుండా రామదాసుని నేల మాళికల్లో బంధించి పైనుంచి చాలీచాలని ఆహారం వేసినట్టు కూటమి ప్రభుత్వం రామకృష్ణారెడ్డి విషయంలో చేసి, ఆయన రామ రామ అంటూ బయటికి వచ్చిన రామదాసులా జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని మద్దతుని స్మరణ చేసుకుంటూ తిరిగి ధర్మ మార్గంలో జైలు నుంచి విడుదలై ప్రజా బహుళయంలోకి ఆయన వచ్చే రోజు ఎంతో దూరం లేదని అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ను నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఇవ్వడమే కాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారికి ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.

## జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లాగా కృషి చేయాలి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

## జాతీయ రహదారి భద్రత కరపత్రాలు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎస్పీ బి. కృష్ణారావు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్** :రోడ్డు ప్రమాదాలను నివారించండి. పల్నాడు జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాలు పూర్తిగా తగ్గించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. నరసరావుపేట లోని కలెక్టర్ కార్యాలయం లో శనివారం ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అధికారు లతో రహదారి భద్రత కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ బి. కృష్ణారావు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రహదారులు భవనాల శాఖ అధికారి గీతా రాణి మొట్ట మొదట పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవలసిన అంశాలను గురించి వివరిం చారు. తదనంతరం పల్నాడు



జిల్లా ఎస్పి రోడ్డు ప్రమాదాల డేటాను పవర్ పాయింట్ ప్రజెంటే షన్ లో చూపించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు అన్ని చర్యలు తీసుకో వాలని కోరారు. ముఖ్యంగా ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్న బ్లాక్ స్పాట్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రమాదానికి కారణాలు గుర్తించి, నివారణా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 34 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని, వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు ప్రమాద కేసులను త్వరగా పరిష్కరించి, బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జాతీయ భద్రత రహదారి ఉత్సవాలపై గోడపత్రికల ను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, జిల్లా ఎస్పి బి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీయస్పీలు ఆర్టీసీ ఆర్.ఎం రజిత కుమారి,ఎక్సైజ్ శాఖ అధికారి,ఆర్టీవో, డీ.ఎం.హెచ్.వో డాక్టర్ రవి, నరసరావుపేట , స్టేట్ ప్రొటెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక విద్యార్థుల పట్ల దాతృత్వాన్ని చాటిన నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల.




**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్** : తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాత ఇంజనీరింగ్ కళాశాలలో ఒకటైన నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్)వారు సామాజిక బాధ్యతగా 130 మంది నిరుపేద మానసిక విద్యార్థులకు బట్టలు స్వీట్స్ అందజేసి తమ దాతృత్వాన్ని చాటారు. వివరాల్లోకి వెళితే వినుకొండ నియోజకవర్గం విటంరాజు పల్లి గ్రామంలో ఉన్న సెయింట్ ఆన్స్ ఉషోదయ మానసిక వికలాంగుల పాఠశాల నందు మరియు నరసరావుపేట పట్టణంలోని లూథరన్ అంధుల పాఠశాల నందు దుస్తులను మిఠాయి లను పంచి పెట్టినట్లు కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా సెక్రటరీ మిట్టపల్లి రమేష్ మాట్లాడుతూ మానసిక వికలాంగుల పట్ల బధిరులు అంధ విద్యార్థుల పట్ల జాలి చూపకుండా వారిలో మానసిక ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పండుగ రోజుల్లో అందరు లాగా వారు కూడా పండుగ చేసుకోవాలని సంకల్పించి వారికి సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో శ్రీధర్ వెంకటరెడ్డి అనిల్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రూ 1673.51 కోట్లతో మంగళగిరి లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

### జీవో జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల ముందు రచ్చబండ కార్యక్రమంలో నారా లోకేష్ ఇచ్చిన హామీల్లో ప్రధాన హామీ భూగర్భ డ్రైనేజి నేడు కార్యరూపంలోకి వచ్చింది. తనకు విజయాన్ని అందిస్తే మంగళగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని ప్రజలకు హామీ ఇచ్చిన లోకేష్ ఇప్పటికే నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను చేపట్టి తన మార్కు పాలన తో ముందుకు సాగుతున్నారు. తాను ఇచ్చిన హామీల్లో భాగంగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కలుగనుంది. రూ.1673.51 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తూ మంగళవారం జీవో విడుదల చేసింది. నివాస గృహాల నుంచి వ్యర్థాలను మురుగునీటిలోకి పంపి దుర్గంధం వ్యాపించకుండా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటమే ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉద్దేశం. రాజధాని ప్రాంతంలోని మంగళగిరి –తాడేపల్లి నగర పాలక సంస్థను సైతం ఆదర్శ నగరపాలక సంస్థగా తీర్చిదిద్దేందుకు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారు. పేద ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించి ఆదర్శ నగరపాలక సంస్థగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. పర్యావరణ పరిరక్షణ, నదీ పరివాహక చట్టాల అమలు కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. రెండు దశల్లో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో భాగంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో 20 మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు), 18 పంపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. పైపులైన్ల ద్వారా మురుగునీటిని సమీపంలోని కాలువల్లోకి, చెరువుల్లోకి మళ్ళించనున్నారు. వీలైనంత త్వరలోనే భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతో మంగళగిరి వాసుల మురుగునీటి కష్టాలు శాశ్వతంగా తీరనున్నాయి అనడంలో ఎటువంటి సందేహము లేదు.

## తండ్రి కలదుటే మృతి చెందిన కొడుకు



**వినుకొండ మేజర్ న్యూస్** : వినుకొండ నియోజకవర్గం లోని శావల్యాపురం మండలం కన్నర్లపూడి బీఈడీ కాలేజీ సమీపంలో మంగళవారం రోజున రోడ్డు ప్రమాదం జరిగింది రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రాక్టర్లు పొలం పనుల నిమిత్తం బ్రహ్మయ్య అనే యువకుడు వేగంగా బైకు పైన వెళ్తూ వెనకనుంచి బలంగా ఢీకొట్టడంతో ఈ సంఘటనలో బైకు నలుపుతున్న యువకుడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు వేడుక కూర్చున్న అతని తండ్రి స్వల్ప గాయాలతో పాలయ్యాడు మిగిలిన వివరాలు తెలియాల్సి ఉంది

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని పలువురు బాధితులకు మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. తాడేపల్లి పట్టణానికి చెందిన చంద్రమౌళి సుప్రజకు రూ.40, 350 లు, తుపాకుల వెంకటేశ్వర్లు కు రూ. 41,360 ల చెక్కులను తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోలి సౌరి, తాళ్లూరు శ్రీను, కాటాబత్తుని నిర్మల, షేక్ సైదా, మహమ్మద్ బేబీ, జోజమ్మ, చల్లా రంగయ్య, సైకం సాంబయ్య, కొమరం చిన్న బుచ్చయ్య, గుడివాడ రాజేష్, పద్మ , షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మంగళగిరి పట్టణానికి చెందిన నూతల పార్టీ వెంకటేశ్వరరావు కు రూ.2.51 లక్ష విలువైన చెక్కును పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నేతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పందేటి మణికంఠ, గజ్జల వెంకటరమణ, మహిమ, పురుషోత్తం రాజు తదితరులు పాల్గొన్నారు.ద

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**వినుకొండ మేజర్ న్యూస్:** శావల్యాపురం పిహెచ్సి ని సందర్శించిన చీఫ్ విప్ జీవీ. కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్న కూటమి ప్రభుత్వం. రాష్ట్రంలో వైద్య రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ హాస్పిటల్స్ కు దీటుగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం శావల్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చీఫ్ విప్ జీవీ ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యులు సిబ్బంది అటెండెన్స్ రికార్డు, ఓపి రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు, వసతులను అడిగి తెలుసుకున్నారు. ఆశా దే సందర్భంగా ఆసుపత్రిలో జరుగుతున్న ఆశా కార్యకర్తల సమావేశానికి హాజరై సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. గత వైసిపి పాలనలో ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసారన్నారు. రోగులకు సౌకర్యాలు లేక, సక్రమంగా మందులు లేక అనేక ఇబ్బందులకు గురైన పరిస్థితులను చూశామన్నారు. 18 నెలల కూటమి పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల నందు కార్పొరేట్ హాస్పిటల్స్ కు దీటుగా వైద్య పరీక్షల పరికరాలు ఏర్పాటు చేయడం, అనుభవం కలిగిన వైద్యులను నియమించి, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అంతేకాకుండా గుండె పోటు



సమయంలో తీసుకోవలసిన ఎంతో విలువైన ఇంజక్షన్లు కూడా పీహెచ్సీ, సిహెచ్సిలో అందుబాటులో ఉందన్నారు. నేడు అన్ని రకాల వ్యాక్సిన్లు ప్రభుత్వాసుపత్రిలో ఉన్నాయని, రోగులకు అత్యవసర సేవలు కూడా అందించడం జరుగుతుందన్నారు. సాధారణ కాన్పులు ఆసుపత్రిలో అధిక శాతం జరిగే విధంగా ఆశా కార్యకర్తలు పనిచేయాలన్నారు. కానుపులు ఇంటిదగ్గర జరగకుండా ప్రజల్లో అవగాహన పెంచి తప్పనిసరిగా ఆసుపత్రికి తీసుకురావాలన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని, ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు అందించాలని సూచించారు. అలాగే ఇంటింటికి తిరిగి జ్వరం, విరోచనాలు వంటి రోగాలను గుర్తించి సర్వే చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి శావల్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కన మల్లికార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే వేడుకల ప్రదేశాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 26న అమరావతి రాజధానిలో జరగనున్న రిపబ్లిక్ డే వేడుకల నిర్వహణకు సంబంధించి, తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపూడి గ్రామపంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి హైకోర్టు వైపు వెళ్లే రహదారి కుడి వైపున సిద్ధం చేస్తున్న వేడుకల నిర్వహణ ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మంగళవారం పరిశీలించారు. వేడుకల నిర్వహణ ప్రదేశాన్ని చిత్ర పటం (లేఅవుట్) ఆధారంగా సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఏర్పాట్లపై స్పష్టమైన మార్గదర్శకాలు అందజేశారు. రిపబ్లిక్ డే వేడుకలు ప్రశాంతంగా, సురక్షతంగా, ఎలాంటి అంతరాయాలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలను ముందస్తుగా చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో సీఆర్డీఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్యాసాగర్ రావు, తుళ్లూరు డీఎస్పీ మురలీకృష్ణ, ఎస్బి డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బి సీఐ అలహరి. శ్రీనివాస్, తుళ్లూరు పోలీస్ స్టేషన్ సీఐలు ఖ.శ్రీనివాసరావు, ఎం. శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావు పాల్గొని భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఉద్యోగాల పేరుతో లక్షలు వసూలు చేసిన మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్

**వినుకొండ మేజర్ న్యూస్** : వినుకొండ పట్టణ మున్సిపాలిటీ నందు టిఎల్ఎఫ్ గా పనిచేయుచున్న శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామానికి చెందిన వేల్పుల బాబురావు తనకు మున్సిపాలిటీ నందు పర్మినెంట్ ఉద్యోగం ఇప్పిస్తాను అని చెప్పి తన వద్ద 2,13,660/- రూపాయలు తీసుకున్న షేక్ నాగూర్ బాబా వలి ఏ సర్కార్ మరియు వినుకొండ పట్టణ మున్సిపాలిటీ నందు పనిచేసిన అంగడి సాంబశివరావు, జూనియర్ అసిస్టెంట్ పై స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినట్లు వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని పట్టణ ఎస్ఐ తెలియజేశారు. సోమవారం వినుకొండ మున్సిపాలిటీ వద్దకు వెళ్లి అక్కడ ఇంకా ఎవరైనా ఈ విధంగా ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసినట్లు ఫిర్యాదులు ఏమైనా అందినాయ అని మున్సిపాలిటీ అధికారులను విచారించగా వారు అటువంటి ఫిర్యాదులు ఏమీ అందలేదని తెలియజేసినారు.



# కేంద్ర పథకాలపై సమీక్ష సమావేశం

**– ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి.**



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అన్ని బ్యాంకు ల బ్రాంచ్ మేనేజర్ లకు, మండల స్థాయి కమిటీ సభ్యులకు, గ్రామ స్థాయి కమిటీ సభ్యుల కు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సూర్య ఘర్ అనే అంశాల పై ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి మీటింగు నిర్వహించి, అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన అనేది తక్కువ ప్రీమియం (సాధారణంగా రూ. 20)తో రూ. 2 లక్షల ప్రమాద బీమాను అందించే సామాజిక భద్రతా పథకం అని, ఇది ప్రమాదవశాత్తు మరణం లేదా వైకల్యం సంభవించినప్పుడు ఆర్థిక భద్రతను ఇస్తుందని,ఇది 18-70 ఏళ్ల మధ్య ఉన్న మరియు సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ ఉన్నవారికి అందుబాటులో ఉంటుందని ప్రతి సంవత్సరం పునరుద్ధరించబడుతుందనీ ఎంపిడిఓ వెల్లడించారు.ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన అనేది 18-50 సంవత్సరాల మధ్య వయస్సు గల వారికి రూ.436 వార్షిక ప్రీమియంతో రూ.2 లక్షల జీవిత బీమాను అందించే పథకం, ఇది ఏదైనా కారణం చేత మరణించినా రూ 2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుంది, సేవింగ్స్ అకౌంట్ ద్వారా ప్రీమియం ఆటో డెబిట్ అవుతుంది, మరియు 55 ఏళ్ల వరకు పునరుద్ధరించుకోవచ్చు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన అనేది దేశంలోని కోటి గృహాలకు నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రారంభించిన పథకం. 2026 నాటికి, ఈ పథకం కింద నివాస గృహాలపై సోలార్ ప్యానెల్‌లను ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం భారీ సబ్సిడీలను అందిస్తోందనీ ఎంపిడిఓ పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో అవగాహన కల్పించి అందరూ పాలసీ లు తీసుకునే విధం గా పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది కృషి చేయాలని ఎంపిడిఓ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న అన్ని బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు మరియు మండల కమిటీలోని డిప్యూటీ ఎంపీడీవో సుధారాణి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో కిషోర్ బాబు, ఏపీవో వెంకటనారాయణ, ఏ పి ఎం సమాధానం, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, గ్రామస్థాయి కమిటీ లో ఉన్న అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, మహిళా పోలీసులు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు హాజరు అయినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

## నాకు ప్రాణహాని ఉంది.. గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో ఓ గ్రామస్తుడు ఆవేదన



**గుంటూరు క్రైమ్ మెజర్ న్యూస్:** తనకు జూలూరు గోపి అనే వ్యక్తి నుండి ప్రాణహాని ఉందని గుంటూరు జిల్లా, ఫిరంగిపురం మండలం, వేములూరిపాడు గ్రామానికి చెందిన తుర్లికొండ గౌతమ్ సాయి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో తుర్లికొండ గౌతమ్ సాయి మీడియాతో మాట్లాడారు. వేములూరిపాడు గ్రామంలో జూలూరు గోపి రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్నాడని, ఈ నేపథ్యంలో అతనికి మరి కొందరు వ్యక్తులకు గొడవలు జరుగుతున్నాయని, ఆ గొడవలకు తనకు ఏమాత్రం సంబంధం లేకున్నా, తను ప్రమేయం ఉందని అపోహతో తనతో జూలూరు గోపి నిత్యం గొడవలు పడుతున్నాడని తెలిపాడు. తనకు జూలూరు గోపి నుండి ప్రాణహాని ఉందని చెప్పారు. ఈ అంశంపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని అన్నారు. తనకు జూలూరు గోపి నుండి రక్షణ కల్పించాలని కోరాడు. తనకు ఏదైనా జరిగితే జూలూరు గోపి నే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

## పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ నూతన మెంబర్‌గా మీసాల అశోక్ కుమార్ జాయిన్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ నందు నూతన మెంబర్ గా జాయిన్ అయిన మీసాల అశోక్ కుమార్ ఈ సందర్భంగా పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ హాల్ నందు జరిగిన కార్యక్రమం నందు పిడుగురాళ్ల కోర్ట్ జడ్జి టి.ప్రవల్లిక పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కమదన కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జడ్జి టి.ప్రవళిక మాట్లాడుతూ సీనియర్ లాయర్లు చెప్పిన విషయాలు విని నేర్చుకోవాలని, సీనియర్ లాయర్లు కి గౌరవము ఇవ్వాలని తెలిపారు. పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ప్రతి రోజు కోర్ట్ కి హాజరు అయి కోర్ట్ లో జరుగుచున్న కేసులును చూస్తూ మెలుకువలు నేర్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దార చెన్నయ్య మాట్లాడుతూ స్ససుఫుల్ అడ్వకేట్ అంటే ఎవరు అయితే ఎక్కువ కేసెస్ స్ససస్ చేస్తారో వారే స్ససుఫుల్ అడ్వకేట్ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జడ్జి ని, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుమారస్వామిని, సీనియర్ లాయర్ దార చెన్నయ్యని, నూతనంగా జాయిన్ అయిన అడ్వకేట్ అశోక్ దుశ్శాలవాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ న్యాయవాదులు రూతు బనియన్, చంద్రశేఖర్, ఉడతా కోటేశ్వరరావు, కంభపాటి కోటేశ్వరరావు, యతీరాజుల లక్ష్మ, పి మణి, పి నవ్య, పల్లవి, మౌలాలి, ఈశ, ప్రశాంత్ నాయక్, మందా జాకబ్, లోకేశ్వరి, సీతారామయ్య, అచ్చారావు, ఎం వెంకటేశ్వర్లు, రామకృష్ణ, అయాజ్ అహమ్మద్, ఎస్ వి ఎస్ కోటేశ్వరరావు, బార్ అసోసియేషన్ సెక్రటరీ కోపూరి వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయకుమార్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం ను జయప్రదం చేశారు.

## అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన శాసనసభ్యులు యరపతినేని

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** పిడుగురాళ్ల పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను శాసనసభ్యులు నిరంతరం పర్యవేక్షస్తున్నారు. ముఖ్యంగా రహదారి మరమ్మతులు, పార్కులు, మౌలిక సదుపాయాలు వంటి ప్రాజెక్టుల నాణ్యతను, పురోగతిని పరిశీలించి అధికారులకు నాణ్యతతో పనులు పూర్తి చేయాలని, ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని ఆదేశిస్తున్నారు. పిడుగురాళ్ల పట్టణం నందు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న మున్సిపల్ కార్యాలయాన్ని, నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు పద్మశ్రీ స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు విగ్రహాన్ని, పిడుగురాళ్ల బైపాస్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటైన్ ని పరిశీలించటం జరిగింది.



## ఈ- పంట యాప్ లో ఫిర్యాదులకు అవకాశం

**– జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం జగ్గారావు.**



**ముప్పాళ్ల,మేజర్ న్యూస్ :** రబీ సీజన్ నుండి ఈ - పంట యాప్ నవీకరణ చేశామని జిల్లా వ్యవసాయ అధికారి ఎం జగ్గారావుతెలియజేశారు. మంగళవారం మండలంలోని ఇరుకుపాలెం గ్రామం రైతు సేవ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రైతు ఆన్లైన్ ద్వారా పంట నమోదు వివరములు పరిశీలనతో పాటు ఫిర్యాదులు చేసే అవకాశం ఉందని తెలియజేశారు. రైతులకు పంట వివరాలు నమోదు ముందు, నమోదు రోజు, నమోదు తర్వాత ధ్రువీకరణతో సమాచారం ఎస్ఎంఎస్ ద్వారా వస్తుందన్నారు. రైతులు ఆధార్ నెంబర్ ద్వారా వెబ్ లింక్ లేదా క్యూఆర్ స్కాన్ చేసి వారు ఏమి పంట సాగు చేశారని రైతు సేవ కేంద్రం సిబ్బంది ఆన్లైన్ లో నమోదు చేశారో తెలుసుకోవచ్చు అని తెలియజేశారు. కావున ప్రతి ఒక్క రైతు రబీ సీజన్లో సాగు చేసినటువంటి మొక్కజొన్న, శెనగ, వరి మరియు వివిధ పంటలను రైతు సేవ కేంద్రం సిబ్బంది ద్వారా ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సత్తనపల్లి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి రవి బాబు , ఇరుకుపాలెం గ్రామ వ్యవసాయ సహాయకులు జి గోపి పాల్గొన్నారు.

# పదిలో ఉత్తమ ఫలితాలే లక్ష్యం

**– జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజీ రామారావు.**



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పదో తరగతి పరీక్షల ఫలితాల్లో పల్నాడు జిల్లా గర్వపడేలా కృషి చేయాలనీ పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజీ రామారావు అన్నారు. మంగళవారం నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, టి డబ్ల్యు ఆర్ ఎస్, ఏపీఎంఎస్ ప్రభుత్వయాజమాన్యాల ప్రిన్సిపల్స్ ప్రధానోపాధ్యాయుల, ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు1,2లతో,సీఆర్పీలు, ఏఈ లతో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రత్యేకం సమావేశమును నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ పల్నాడు జిల్లా గత సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో 598, 596 మార్కులతో పల్నాడు ప్రభుత్వ పాఠశాలలు ముందుండాయని ఈ సంవత్సరం కూడా అలాంటి ఫలితాలే పునరావృతం కావాలని ఆకాంక్షంచారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సంయుక్తంగా పనిచేస్తే కష్టం కాదన్నారు. పల్నాడు జిల్లా విద్యాశాఖకు సంబంధించిన ప్రతి అంశంలో కూడా రాష్ట్రంలో ముందు ఉండే విధంగా అందరూ కలిసి సమైక్యంగా కృషి చేయాలని, పదో తరగతి విద్యార్థులకు జరుగుతున్న 100 రోజుల ప్రణాళికను పక్కాగా అమలు పరచాలని, ప్రాథమిక స్థాయి లో విద్యార్థులు జరుగుతున్న 75 రోజుల జీఎఫ్ఎల్ఎన్ ను పకడ్బందీగా అమలు పరచాలని, ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనాన్ని పాఠశాలల్లోని విద్యార్థులందరూ భుజించే విధంగా కృషి చేయాలని, కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల హాస్టల్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారికి వడ్డించే భోజన విషయంలో, రోజువారి అమలవుతున్న మెనూ విషయంలో నాణ్యతలో రాజీ పడవద్దని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన నిధులకు సరిపడా బిల్లులు ఎప్పటికప్పుడు సంబంధిత సైట్ లో అప్లోడ్ చేయాలని, ఉపాధ్యాయుల, విద్యార్థులు హాజరు విషయంలో రాజీ పడొద్దని, ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ వివరాలు టిస్ లో పక్కాగా నమోదు చేసుకోవాలని, ఆ సమాచారం ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా జరిగేందుకు దోహదపడుతుందన్నారు. పరీక్షపే చర్చ నమోదులో పల్నాడు జిల్లా రాష్ట్రంలోనే ముందుండే విధంగా కృషి చేసిన ప్రతి ఒక్కరిని రామారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ఉప విద్యాశాఖ అధికారి ఏసుబాబు, సమగ్ర శిక్ష ఏ ఏం ఓ పూర్ణచంద్రరావు, సమగ్ర శిక్ష కార్యాలయ సిబ్బంది పద్మారావు, పాలేటి శ్రీనివాసరావు నియోజకవర్గంలోని మండల విద్యాశాఖ అధికారులు1,2, వివిధ రెసిడెన్సి పాఠశాలలకు చెందిన ప్రిన్సిపల్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## మాచవరం ఎంపీపీ అంజమ్మను సన్మానించిన ఎమ్మెల్యే యరపతినేని

**మాచవరం మేజర్ న్యూస్:** మాచవరం మండలం నూతన ఎంపీపీగా ఎన్నికలు ఎంపికైన అంజమ్మ ను గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శాల్వా కప్పి, బొకే ఇచ్చి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అంజమ్మ మాట్లాడుతూ నాకు మాచవరం ఎంపీపీగా పదవ రావడానికి కృషి చేసిన గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు రుణపడి ఉంటారని ఆమె అన్నారు. నాకు పదవి రావటానికి సహకరించిన టిడిపి ఓటమి మండల స్థాయి నాయకుల దగ్గర నుండి ప్రతి నాయకులకు, ఎంపీటీసీలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని ఆమె అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఆమె వెంట ఎంపీపీ అంజమ్మ వీరస్వామి, మండల బీసీ సీనియర్ నాయకులు బడుగుల శ్రీను, మండల బీసీ సెల్ మాజీ అధ్యక్షులు ఎన్ .శ్రీనివాసరావు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు ఎండూరి సాంబయ్య, మండల టిడిపి నాయకులు ఖాజావలి, పిల్లు ట్ల మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు.